23-09-25 Samayam_Layout 1 9/23/2025 3:45 AM Page 1

SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 363 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |

# జాప్యాన్ని సహించం



- రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ
- రహదారుల నిర్మాణంపై రైతులకు వివరించాలి
- రైతులకు తక్షణమే పరిహారం అందేలా చేయాలి
- చిన్నచిన్న కారణాలతో పనులు ఆసల్యం కారాదు
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ పక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవరించాలని.. అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రపాయ అంగీకారం తెలుపుతున్నా..

మిగతా 2 లో



నేను ఐటీ గురించి మాట్లాడినా

# వ్యవసాయంపైనే ఆలోచన

## వ్యవసాయాన్ని లాభదాయకంగా చేయడమే లక్ష్యం

- ప్రతి ఎమ్మెల్యే ప్రతి నెలా పొలాలను సందర్శించాలి
- మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులుండాలి
- రూ. 1000 కోట్ల భారమైనా ఆక్వాను ఆదుకునేలా చర్యలు
- వ్యవసాయంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం

**అమరావతి :** సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వ్యవసాయశాఖ పరంగా తీసుకుంటున్న నిర్ణయాలు, రైతులకు లబ్ది చేకూర్చిన అంశాలను చెప్పడంతో పాటు భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నామనే విషయాలను ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రతి నిర్ణయమూ రైతు కోసమే తీసుకుంటున్నానని, వ్యవసాయాన్ని లాభదాయకం చేసే అంశం మీదే ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మనది. అందుకే ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని నిర్ణయించామని, ప్రతి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నామని అన్నారు. అందుకే రకరకాల పంటలను ప్రోత్సహిస్తున్నామని, ఆక్వాను ప్రోత్సహిస్తున్నామని, వ్యవసాయాన్ని ఓ పవిత్రమైన కార్యక్రమంగా భావిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏ పంట వేస్తే గిట్టుబాటు ఉంటుందో చూసి ఆ పంటలు

మిగతా 5 లో

# తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

- బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి
- బోనస్ ప్రకటన సందర్భంగా సీఎం వెల్లడి

02

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

- వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం
- చెరువుల వద్ద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

02





# జలమండలిలో జలగలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22 (సమయం న్యూస్):** జలమండలిలో అధికారులు తాము పని చేస్తున్న చోటు నుండి కదలడం లేదు. ఉద్యోగంలో చేరింది మొదలు ఇప్పటి వరకు తమ కుర్చీని అంటిపెట్టుకునే ఉంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎవరైనా ఉద్యోగి మూడు నుండి నాలుగు సంవత్సరాల వరకు ఒక చోట పనిచేస్తే వారికీ స్థానచలనం కల్పించాల్సి ఉంటుంది. కానీ జలమండలిలో ప్రభుత్వ ఉత్తర్వులకు తిలోదకాలు ఇచ్చేసారు. కొంతమంది ఉన్నతాధికారులు తమ అనునాయులకు కావాల్సిన చోట పోస్టింగ్ లు ఇప్పించడమే కాకుండా వారు అక్కడే పాతుకు పోయే విధంగా వారికీ అన్ని విధాల సహాయ సహకారులు అందిస్తున్నారు.

మిగతా 4 లో

# పేదలను రోడ్డున పడేస్తారా

- దమ్ముంటే బిల్డర్లు.. నాయకులు ఆక్రమణలు కూల్చండి
- ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల

03





# మావోయిస్టులకు బిగ్ షాక్

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక నేతలు హతం

03

నగరంలో మరోమారు

# కుంభవృష్టి

- భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని
- భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు
- పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు

03





సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు

# ఛత్తీస్‌గఢ్ సుముఖత

- నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

.. వివరాలు 2లో

# స్థానిక ఎన్నికలు బహిష్కరించండి

- నిర్వాసితులు పోరాటం చేయాలి
- ట్రిపుల్ ఆర్ బాధితులకు కేటీఆర్‌పిలుపు

03

ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సూచించారు.



23-09-25 Samayam_Layout 1 9/23/2025 3:45 AM Page 2





# నళినికి అండగా ఉంటాం

## సీఎం రేవంత్ ఆదేశాలతో కలెక్టర్ పరామర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్ 22:** మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని యాదాద్రిభువనగిరి కలెక్టర్ హనుమంతరావు కలిశారు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు- కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు. సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్‌గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడురోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది ఏండ్ల క్రితం సోకిన విలక్షణ కీళ్ల జబ్బు గత రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు-, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.

# సింగరేణి దసరా బొనాంజా

## కార్మికులకు 34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం

## ఒక్కో కారమికుడికి రూ.1,95,610 చెల్లింపు

**హైదరాబాద్,సెప్టెంబర్22:** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అంవదించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ. 819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ. 5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు- కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

## ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

## హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

### 26న బతుకమ్మ కుంట ప్రారంభం

హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. సెప్టెంబర్ 26న బతుకమ్మ కుంటను ప్రారంభిస్తారని తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకే చెరువును పునరుద్ధరిస్తున్నామని చెప్పిన ఆయన.. ఎక్కడా కోర్టులను దిక్కరించడం లేదని చెప్పారు.

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

**రాయపూర్,సెప్టెంబర్22 :** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.



# జాప్యాన్ని సహించం

మొదటి పేజీ తరువాయి

తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులు వేగ వంతం చేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు. ఆ అంశం పై తాము చర్చించుకున్నామని.. ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని.. వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోద ముద్ర వేయాని సీఎం కోరారు. రహదారులకు సంబంధించి భూ సేకరణ.. పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్లు ముఖ్యమంత్రిరేంవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా, కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులు త్వరగా చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లను హెచ్చరించారు. భూ సేకరణలో ఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడం సరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు



లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. సమావేశంలో రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్. శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రిఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శివినయ్ కుమార్ రజావత్, ఎన్‌హెచ్‌ఏఐ సభ్యుడు (ప్రాజెక్ట్స్) అనిల్ చౌదరి, మోర్త్ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్‌ఏఐ రీజినల్ ఆఫీసర్ వశంకర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

## వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం

## చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

## అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్ 22: వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు- చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు-, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీలొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు సుముఖత

## నీటమునిగే భూమికి పరిహారం చెల్లింపునకు ఉత్తమ్ అంగీకారం

**రాయ్‌పూర్,సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించనున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్‌ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్‌బి లక్ష్మీకాంత్ రాథోడ్‌ను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.



# తెలంగాణ సాధనలో సింగరేణిది ప్రత్యేక పాత్ర

## బొగ్గు ఉత్పత్తిని ఆపి నాటి ప్రభుత్వంపై ఒత్తిడి

## బోనస్ ప్రకటన సందర్భంగా సీఎం వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు ప్రత్యేక పాత్ర పోషించారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సింగరేణి కార్మికుల భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎప్పటికి గుర్తుంచు కుంటుందని అన్నారు. సింగరేణి కార్మికులకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించింది సర్కార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూతపడుతుం దన్న దశలో సింగరేణిని కాకా వెంకటస్వామి ఆదుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో బొగ్గు ఉత్పత్తి మె-ుత్తని స్తంభింపచేసి అప్పటి ప్రభుత్వాల మీద ఒత్తిడి తెచ్చినట్లు గుర్తు చేశారు. దేశంలో వెలుగులు విరాజిల్లుతున్నాయంటే.. సింగరేణి కార్మికులు ఉత్పత్తి చేసిన బొగ్గు కారణమని అన్నారు సీఎం రేవంత్. నిరంతరం కష్టపడి రాష్ట్ర ఆదాయంలో, దేశ ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులను సంస్థకు వచ్చిన లాభాల్లో భాగస్వామ్యం చేస్తోందని అన్నారు. ఒకప్పుడు సింగరేణి సంస్థ నష్టాల్లో కూరుకుపోయి మూతపడే దశలో ఉన్నప్పుడు కాకా వెంకటస్వామి కేంద్రంతో మాట్లాడి సంస్థను ఆదుకున్నారని అన్నారు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడకుండా లాభాల్లో నడుస్తుందని అన్నారు సీఎం రేవంత్.ఇప్పుడు సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికులకు వాటా ఇస్తూనే.. కార్మికుల భవిష్యత్తు కోసం చర్యలు చేపట్టామని అన్నారు. కార్మికులకు పండగ బోనస్ తో పాటు- భవిష్యత్ పెట్టు-బడుల కోసం కూడా నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పండగ బోనస్ ఇస్తున్నామని తెలిపారు సీఎం రేవంత్. సింగరేణి సంస్థ కార్పొరేట్ సంస్థలతో పోటీ పడి ఎదగాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్.

# కేటీఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి పేర్కొన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్య్రానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేస్తారా

- దమ్మున్టే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి
- పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా
- ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా
- పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త
- గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల



**మేడ్చల్, సెప్టెంబర్ 22:** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు. గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు–, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ. 2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు–న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు–న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేసి కాళ్లు, చేతులు పొగొట్టు–కొని మరీ పేదలు ఇక్కడ బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 గజాల గుడిసెల్లో ఉండే వారి మీదనా హైడ్రా ప్రతాపమని హెచ్చరించారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్లుగా.. దొంగ దెబ్బ తీసినట్లు–.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి పేదల ఇళ్లను కూలగొట్టారని ఫైర్ అయ్యారు. ఇళ్లను కూలగొట్టడంతో నిన్న రాత్రి అంతా ఆ పిల్లలతో వర్షంలోనే తడుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు– స్తంభాలు కూలగొట్టి, కరెంటు లేకుండా, తాగడానికి నీళ్లు లేకుండా చేశారని మండిపడ్డారు. ఇక్కడి పేదల దీనాస్థితి చూసైనా కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించాలని హితవు పలికారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి.. కానీ 40 ఏళ్ల నుంచి ఇక్కడ ఉంటు–న్న పేదల ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని ధ్వజమెత్తారు. రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని హైడ్రా అధికారులు అంటు–న్నారని.. కానీ ఇక్కడ ఉంది 300 గుడిసెలు, పేదల ఇళ్లని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్లని కూలగొట్టి రూ. 15 వేల కోట్ల స్థలాలు కాపాడామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ఫైర్ అయ్యారు. ఇప్పటికైనా బస్తీ వాళ్లతో ప్రభుత్వం మాట్లాడాలని సూచించారు. నరసింహ బస్తీ, బాలయ్య బస్తీ, గాలిపోచమ్మ బస్తీలో ఉన్నవారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లను సైతం తొక్కించడంతో కన్నీరు మున్నీరవుతున్నాహైడ్రా అధికారులు కనీసం కనికరించడం లేదని మండిపడ్డారు. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా హైడ్రా అధికారుల మాదిరిగా ప్రవర్తించలేదని ఫైర్ అయ్యారు ఎంపీ ఈటల రాజేందర్. శంకర్ హిల్స్ లాంటి ప్రాంతాల్లో వంద కోట్ల ఎకరాల ఉన్న భూములను కబ్జా చేస్తే హైడ్రా అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రశ్నల వర్షం కురిపించారు. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే హైడ్రా అధికారులకు మంచి జరుగదని హితవు పలికారు. గాజుల రామారంలోని పేదలు పరాయి వారు కాదని... పాకిస్థాన్, బంగ్లాదేశ్ వాళ్లా..?.. భారతమాత బిడ్డలు కాదా..? అని నిలదీశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా పేదల ఇళ్లను కూలగొట్టడం ఆపాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు.

# జీఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

## అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



**భువనగిరి, సెప్టెంబర్ 22:** జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు–చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీవిఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నగరంలో మరోమారు కుంభవృష్టి

## భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని

## భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు

## పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుము కున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు– అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు– జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూ–ర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాంనగర్, అమీర్ పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు– పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్–రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్–దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.



# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

## కాంగ్రెస్‌ను నమ్మనిందుకు నిండా మునిగారు

## బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటున్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు– ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు ప్రజలందరికీ రూ. 15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నికలు బహిష్కరించండి

## ట్రిపుల్ ఆర్ బాధితులకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ట్రిపుల్ ఆర్ కారణంగా అన్యాయం జరిగితే నిలదీయాలని, స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాకు చెందిన ఆర్‌ఆర్‌ఆర్ బాధితులంతా ఐకమత్యంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల ట్రిపుల్ ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్య పరిష్కరించకపోతే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు బహిష్కరించడం వల్ల మీ సమస్య దిల్లీకి వెళ్తుంది. అసెంబ్లీలో మాకు మైక్ ఇవ్వట్లేదు. మైక్ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం భయపడుతోంది. కత్తి వాళ్ల చేతిలో పెట్టారు.. మమ్మల్ని యుద్ధం చేయమంటున్నారు. కాంగ్రెస్ నేతల భూముల్లో రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేంకాదు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్ట వంకర్లు తిప్పారు. గతంలో ఓఆర్‌ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమి ఇచ్చారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయొచ్చు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దాం అని కేటీఆర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు జగదీశ్‌రెడ్డి, కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్‌పై స్పష్టత ఇవ్వండి

## లేకుంటు ప్రతిఘటన తప్పదు: సీపీఎం

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్పు, నిర్వాసితులకు పరిహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనివ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రైతులతో మాట్లాడకుండా, గ్రామసభలు నిర్వహించకుండా, భూసేకరణలో స్పష్టతలేకుండా బలవంతంగా భూములను తీసుకోవాలని ప్రయత్నిస్తే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. 8 జిల్లాలు, 33 మండలాలు, 163 గ్రామాల పరిధిలో ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ కోసం 100 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని హెచ్ఎండీఏ మొదట నోటిఫికేషన్ ఇచ్చిందని, దాన్ని మార్చి రెండోసారి, మళ్లీ మూడోసారి అలైన్‌మెంట్‌ను విడుదల చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నట్టు– జాన్‌వెస్లీ తెలిపారు.

# ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

## తీర్పును రిజర్వ్ చేసిన సుప్రం కోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.



# నేడు మేడారం సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, సెప్టెంబర్ 22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రి ఏర్పాటు

## యాప్‌ను ఉపయోగించుకోవాలన్న ఈవో

**విజయవాడ, సెప్టెంబర్ 22:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు. 'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారు ఝామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.

# స్వదేశీ ఉత్పత్తులను వాడండి

## దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం.. ● ప్రజలకు మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన జీఎస్టీ సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ÷ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్‌లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీతత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా ఏ÷ు తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

# కెనెడాలో ఖలిస్తానీ ఉగ్రవాది అరెస్ట్

## పన్నూకు అత్యంత సన్నిహితుడుగా పేరు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఖలిస్థానీ ఉగ్రవాది ఇందర్‌జీత్ సింగ్‌గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ అనే వేర్పాటు-వాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్ సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్‌ఎఫ్‌జే కార్యకలాపాలు చూసుకుంటున్నాడు.ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబర్‌లోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది. ఇదిలాఉంటే.. ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసేందుకు భారత కెనడాల మధ్య అంగీకారం కుదిరిందని ఇటీవల మన విదేశాంగ ప్రకటించింది. ఈ అంగీకారంలో భాగంగా ఉగ్రవాదం, అంతర్జాతీయ నేరాలను ఎదుర్కొనేందుకు కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 2023లో ఒక సిక్కు వేర్పాటు-వాది హత్య అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాలు సంబంధాలను పునరుద్ధరించు కుంటున్నాయి. దానిలో భాగంగా భారత్, కెనడాలు ఉపసంహరించుకున్న రాయబారులను ఇటీ-వల తిరిగి నియమించుకున్నాయి. అనంతరం సంబంధాల పునరుద్ధరణే లక్ష్యంగా దేశ రక్షణ సలహాదారు అజిత్ డోభాల్, కెనడా భద్రతా సలహాదారు నథాలీ డ్రౌయిన్‌ల మధ్య చర్చలు జరిగాయి. జూన్‌లో కెనడాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ ఇరు దేశాల సంబంధాలపై అక్కడి ప్రధాని మార్క్ కార్నీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అరెస్ట జరగడం విశేషం.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రాథమిక నివేదిక

## పైలట్ల పనితీరుపై విమర్శలు సరికాదని సుప్రీం వ్యాఖ్య



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి సంబంధించిన ప్రాథమిక నివేదికపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పైలట్ల పనితీరులో లోపాలు ఉన్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను అత్యున్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదికపై ఊహాజనిత కథనాలు దురదృష్టకరమని, అది బాధ్యతారాహిత్యమేనని పేర్కొంది. ఈ ప్రమాదంపై స్వతంత్ర దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్లపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కు నోటీసులు ఇచ్చింది. జూన్ నెలలో అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు- ఏఏఐబీ నివేదికను సమర్పించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు- ఆ నివేదికలో వివరించింది. దర్యాప్తు కొనసాగుతోందని.. ప్రమాదానికి మూల కారణాలు, సిఫార్సులతో తుది నివేదికను విడుదల చేస్తామని తెలిపింది. ఆ తర్వాత అంతర్జాతీయ మీడియాలో వచ్చిన కథనాలు దిగ్భ్రాంతిని కలిగించాయి. ఎయిరిండియా విమానం పైలటే ఇంధన స్విచ్‌ను షట్‌డౌన్ చేశారంటూ ఊహాజనిత వార్తలు ప్రచురించాయి. దర్యాప్తు కొనసాగుతోన్న దశలో ఇటు-వంటి చర్యలు బాధ్యతారాహిత్యంతో కూడినవని అప్పట్లో ఏఏఐబీ ఖండించింది. ఈనేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు కోసం పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదించారు. అసలు ఏం జరిగిందో గుర్తించేందుకు ÷-లఫైట్ డేటా రికార్డర్‌ను పరిశీలించేందుకు నిపుణులను అనుమతించాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందించింది.న్యాయపరమైన, నిష్పాక్షిక దర్యాప్తు వరకు చూసుకుంటే అది ముఖ్యమే. కానీ ఆ వివరాలన్నీ బహిర్గతం చేస్తే.. పాడ్‌కాస్టుల్లో కొత్త సిద్ధాంతాలు అల్లేస్తారు. ఎవరైనా బాధ్యతారహితంగా పైలట్‌ది తప్పు అని చెప్తే.. అది ఆ కుటుంబంపై ఎంతో ప్రభావం చూపుతుంది. ఒకవేళ.. తుది నివేదికలో ఆ పైలట్ పేరు లేకపోతే.. అప్పుడు ఏం చేస్తాం అని ప్రశ్నించింది.



# జలమండలిలో జలగలు

మొదటి పేజీ తరువాయి

కొంత మంది ఉద్యోగులు ఉన్నతాధికారుల సహకారంతో మంచి పోస్ట్ లో సకల సుఖాలు అనుభవిస్తుంటే ఆ సహకారం లేని ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చాలా ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. ఒకే డివిజన్లో పది సంవత్సరాల నుండి పాతుకొని పోయారు. ట్రాన్స్మిషన్ లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి అక్కడే ఉద్యోగంలో చేరి ఇప్పుడు జనరల్ మేనేజర్ స్థాయి కి వచ్చినప్పటికి అతను అక్కడే పనిచేయడం గమనార్హం. అదే కాకుండా మరో నాలుగు డీ జి ఎం లకు ఇంచ్చార్జిగా వ్యవహారిస్తున్నారు. ఉద్యోగులు లేక ఇంచార్జీ ఇచ్చారు అనుకుంటే పొరపాటు. వేరేవారిని రానివ్వరు వారు అక్కడి నుండి కదలరు. హిమాయత్ సాగర్ వద్ద పని చేస్తున్న మరో ఉద్యోగయితే పదహారు సంవత్సరాల నుండి అదే స్థానంలో పని చేస్తున్నారు. ఈయన కూడా మరో నాలుగు

డి జి ఎం లకు ఇంచార్జ్‌గా ఉన్నారు. వీరు చేస్తున్న అవినీతి అక్రమాలపై జలమండలిలో కింది స్థాయి వరకు తెలిసినప్పటికి డైరెక్టర్ల అండదండలు వారికీ పుష్కళంగా ఉండడంతో వారు నిమిత్త మాత్రులుగా ఉండిపోతున్నారు. వారు చెప్పినట్టు వినకపోయిన, తమ గురించి మీడియాకు చెప్పిన వారిని వేధింపులకు గురిచేయడం అనేది వీరికి వెన్నతో పెట్టిన విద్య. మునిసిపల్ శాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉన్నారు కాబట్టి సంస్థ కు చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి

- అన్ని రకాలుగా తెలంగాణ అనుకూలం, అవకాశాలు పుష్కలం
- ఇటలీ పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి ఆహ్వానించిన మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, సెప్టెంబర్ 22 :** దేశంలోనే అతిపెద్ద ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌గా దూసుకెళ్తున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఇటలీ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఆ దేశానికి చెందిన ప్రముఖ ఏరోస్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంపోనెంట్ తయారీ, సప్లై చైన్, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్(ఎమ్మార్వో), అవియానిక్స్, రాడార్ అండ్ సెన్సార్ సిస్టమ్స్, న్యూ-స్పేస్ అండ్ చిన్న ఉపగ్రహాలు, అడ్వాన్స్ డ్ మెటీరియల్స్ అండ్ కంపోజిట్స్ తయారీలో తెలంగాణలో ఉన్న అవకాశాలు, అనుకూలతలను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. 'రాష్ట్రంలో ప్రత్యేక ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు, భారీ ఎంఎస్ఎంఈ నెట్‌వర్క్, శక్తిమంతమైన ఆర్అండ్‌డీ, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, అత్యుత్తమ ప్రతిభ గల మానవ వనరులు, సుస్థిర ప్రభుత్వం, సమర్థవంతమైన నాయకత్వం, పారిశ్రామిక ప్రోత్సాహక విధానాలతో కూడిన పటిష్ఠమైన ఎకో సిస్టమ్ అందుబాటులో ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా టీజీ - ఐపాస్ ద్వారా 15 రోజుల్లోనే వేగంగా అనుమతులు ఇస్తున్నాం' అని చెప్పారు. 'హైదరాబాద్ ఏరోనాటికల్ లిమిటెడ్, డీఆర్ డీవో లాంటి కేంద్ర సంస్థలు, టాటా అడ్వాన్స్డ సిస్టమ్స్, ధ్రువ స్పేస్, స్కైరూట్ స్పేస్, బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్, జీఈ ఏవియేషన్, ప్రాట్, విట్నీ లాంటి దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయి. హై ప్రెసిషన్ మెషినింగ్, షీట్ మెటల్, హైడ్రాలిక్ సిస్టమ్స్ వంటి క్లిష్టమైన భాగాలను ఇక్కడ తయారీ చేసి, అంతర్జాతీయ మార్కెట్‌కు సరఫరా చేయొచ్చు. విమానాలు, హెలికాప్టర్ల ఇంజిన్ల నిర్వహణలో ఇటలీకి ఉన్న నైపుణ్యం ఇక్కడి డిఫెన్స్, ప్రైవేట్ రంగాలకు ఎంతో ఉపయోగపడుతుంది' అని పేర్కొన్నారు. 'అవియానిక్స్, రాడార్ & సెన్సార్ సిస్టమ్స్‌లో ఇటలీ కంపెనీలకు అపార అనుభవం ఉంది. ఈ రంగానికి చెందిన వస్తువులను ఇక్కడ ఉత్పత్తి చేస్తే దేశ రక్షణ రంగం అవసరాలు తీరుతాయి. ఇతర దేశాలకు ఎగుమతి చేయొచ్చు' అని అన్నారు. 'ధ్రువా స్పేస్, అనంత్ టెక్నాలజీస్, స్కైరూట్ వంటి హైదరాబాద్ స్టార్టప్‌లు ఇప్పటికే తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాయి. వీటితో కలిసి శాటిలైట్ సబ్-సిస్టమ్స్, పేలోడ్స్ తయారీలో భాగస్వామ్యం కావొచ్చు. తేలికైన, అధిక బలం కలిగిన కంపోజిట్స్ తయారీలో ఇటలీకి ఉన్న ప్రత్యేక పరిజ్ఞానానికి ఇక్కడ అధిక డిమాండ్ ఉంది' అని తెలిపారు. 'తెలంగాణ - ఇటలీ' మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిఫెన్స్, ఏరోస్పేస్ డైరెక్టర్ ప్రవీణ్ పీఏ, కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇటలీ ఇన్ బెంగళూరు జియాన్‌డొమెనికో మిలానో, ట్రేడ్ కమిషనర్ అంటోనియెట్టా బక్కానారి, ఇండస్ట్రియల్ ఇంటర్నేషనలైజేషన్, నేషనల్ ఎకానమీ మిషన్స్ సెక్షన్ హెడ్ సిల్వియా సిక్కారెల్లి, ప్రెసిడెన్సీ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ లూగి రిగ్గియో, మల్టీ లేటరల్ సైంటిఫిక్ డిప్లొమసీ హెడ్ అలెశాంద్రో గార్బెల్లిని, వాన్‌జెట్టి ఇంజనీరింగ్ ఎస్ఆర్ఎల్, లియోనార్డో, లీఫ్ స్పేస్ ఎస్‌పీఏ, ఎలిటాల్ - ఎలట్రానికా ఇటాలియానా - సోసియెటా' ఏ రెస్పాన్సిబిలిటా', ఈఐఈ గ్రూప్, అరేసిస్, నానో-టెక్ ఎస్‌పీఏ, ఈఎల్టీ గ్రూప్, ఆఫీసినా స్టెల్లారే ఎస్‌పీఏ, స్టెల్లార్ ప్రాజెక్ట్ తదితర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేను ఐటీ గురించి మాట్లాడినా వ్యవసాయంపైనే ఆలోచన

మొదటి పేజీ తరువాయి

వేసేలా ప్రోత్సహిస్తామని చెప్పారు.

**ప్రజాప్రతినిధుల పొలం బాట**

"ప్రతీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నెలకు ఒక్క రోజు పొలం దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడాలి. అక్టోబరు నుంచి ప్రతీ నెలా రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారం చేస్తాం. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం. ప్రజా ప్రతినిధులు రైతుల వద్దకు వెళ్లి... ప్రభుత్వం రైతుల గురించి ఎలాంటి ఆలోచన చేస్తోంది... వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటోందని వివరించాలి. ప్రతీ ప్రజా ప్రతినిధి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి. వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాం. పురుగు మందులు, ఎరువుల వాడకంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. తెగుళ్లను గుర్తించి నివారణ చర్యల కోసం డ్రోన్లను వాడొచ్చు.

అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల ఆక్వాలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. రైతులకు సంపద రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సాగు ఖర్చులు తగ్గించడానికి సాంకేతికతతో రైతును ఆదుకుంటాం" అని స్పష్టం చేశారు.

**యూరియాపై విమర్శలు చేసే వారు తీసుకునేది సర్టిఫికేషన్ ఆహారమే**

"రైతులకు వాస్తవాలు చెప్పి పురుగుమందులు, ఎరువులు వాడుతుంటే వారికి అవగాహన కల్పించాలి. వరదలు, వర్షాలతో ఎరువు కొట్టుకుపోవటం వల్ల బూస్టర్ డోస్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.16 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది అదనంగా పంట వేశారు. 25 శాతం మేర యూరియా ఎక్కువ వినియోగించారు. దాణా పెంచడానికి కూడా యూరియాను వినియోగించుకున్నారు. ఖరీఫ్ సీజన్ కు 16.70 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియా అలాట్మెంట్ వచ్చింది. ప్రస్తుతం 5.54 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రంలో అందుబాటులో ఉంది. యూరియా ఎక్కువ వినియోగించటం వల్ల పాలు కూడా కలుషితం అవుతున్నాయి. యూకలిప్టస్, పసుపు లాంటి పంటలకు కూడా యూరియా వాడేస్తున్నారు. రాష్ట్రంలో హెక్టారుకు సగటున 255 కేజీల మేర యూరియా వినియోగం జరుగుతోంది. తద్వారా భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. భూసారం కూడా దెబ్బతింటోంది. ప్రజారోగ్యంతో పాటు పంట ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోంది. కొత్త తెగుళ్లతో పంటలు దెబ్బతింటున్నాయి. రసాయనాలు, యూరియా అధిక వినియోగంపై రైతుల్ని చైతన్యపర్చాల్సి ఉంది. ఫెర్టిలైజర్ల వినియోగం వల్ల మార్కెట్ ఉండదు. పీఎం ప్రణామ్ కింద రసాయన ఎరువుల వినియోగం తగ్గించిన రైతులకు రూ.800 సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాకే బదిలీ చేస్తాం. టెస్టింగ్ అండ్ ట్రేసింగ్ వల్ల రైతులు నష్టపోకూడదు. బాధ్యతలేని నాయకులు ఎరువులు ఇవ్వలేదని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సర్టిఫికేషన్ ఇచ్చిన ఆహారాన్నే తీసుకుంటున్న ఆ నేతలు రైతులను మోసగిస్తున్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న రైతు ప్రభుత్వం కూటమిది. రైతులు ఉత్పత్తి చేసే పంటలపై శ్రద్ధపెట్టాలి, సేంద్రీయ ఎరువులు ఉపయోగించి, రసాయన పురుగు మందులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండిద్దాం" అని చంద్రబాబు చెప్పారు.

**సాగు విస్తీర్ణం పెరిగింది**

"సమర్ధ నీటి నిర్వహణ కారణంగా అన్ని రిజర్వాయర్లల్లో నీటితో కళకళలాడుతున్నాయి. నెల్లూరులో ఎప్పుడూ ఒక పంటే వేస్తారు. ఈసారి అక్కడ రెండు పంటలు వేశారు. రైతులకు సమృద్ధిగా నీరు అందుతుండడంతో పంటలు విరివిగా వేస్తున్నారు. అదే దిశలో మేమూ రైతు సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలో వేస్తున్నాం. తొలి విడతగా రూ.7 వేల చొప్పున మొత్తంగా రూ.3,173 కోట్లు రైతుల ఖాతాలో వేశాం. ఉల్లి ధరలు పడిపోతే హెక్టారుకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రకటించాం. ఈ స్థాయిలో ఉల్లి పంటకు నష్టపరిహారం గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. అలాగే టమాటో ధర పడిపోయినా ప్రభుత్వం 1267 మెట్రిక్ టన్నుల టమాటాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. మామిడికి రూ.194 కోట్ల మేర అదనంగా చెల్లింపులు చేసి రైతును ఆదుకున్నాం. మిర్చి, కోకో, పత్తి, పొగాకు రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. ప్రకృతి సేద్యాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా ప్రతీ ఎకరాకూ నీటిని ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాం.

అగ్రిటెక్ లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణకు ఎక్కువ ప్రాధాన్యతను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. కిసాన్ డ్రోన్స్ ద్వారా రైతులకు సేవలు అందిస్తున్నాం. రుతుపవనాల కారణంగా ఈసారి చాలా చోట్ల భారీ వర్షాలు కురిశాయి. మైక్రో ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ లో ఏపీ దేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. అనంతపురంలో అమలు చేసిన మైక్రో, డ్రిప్ ఇరిగేషన్ ను నమూనాగా తీసుకుని ప్రధాని మోదీ గుజరాత్ లో అమలు చేశారు. అందుకే దేశంలో ఈ రెండు రాష్ట్రాలు మైక్రో ఇరిగేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్నాయి. 90 శాతం సబ్సీడిని మైక్రో ఇరిగేషన్ వినియోగించే రైతులకు అందిస్తున్నాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా లక్ష హెక్టార్లకు 15 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. ఏడేళ్లలో 105 టీఎంసీల నీరు ఆదా అయినట్టే. అలాగే రూ 434 కోట్ల విలువైన 10,871 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే 364 లక్షల పని దినాలు కూడా ఆదా చేసుకున్నట్టే. దీని విలువే రూ.1820 కోట్ల మేర ఉంటుంది. 35 వేల టన్నుల యూరియా కూడా రైతులకు ఆదా అవుతుంది. మొత్తంగా రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయాన్ని రైతులు సాధించి నట్టే. ఉద్యాన రంగానికి సంబంధించి క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఫుడ్ ప్రాసెసింగ్ పైనా ప్రధానంగా దృష్టి పెట్టాం. ఈ రంగంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా గరిష్టంగా ఆదాయం సాధించే అవకాశం ఉంది" అని చంద్రబాబు వివరించారు.

**మెరైన్ ఎకానమీపై శ్రద్ధ పెడతాం**

"ఆక్వా కల్చర్ తో పాటు వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ ఏపీ నెంబర్ వన్ గా మారే పరిస్థితి తీసుకువస్తాం. ట్రంప్ అధిక టారిఫ్ ప్రభావం కొన్నింటిపై పడుతోంది. రూ.21 వేల కోట్ల ఆక్వా ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. టారిఫ్ పెరిగిపోవటం వల్ల ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తున్నాం. రిజిస్ట్రేషన్లు చేసుకుంటే జోన్లకు అతీతంగా అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ను అందిస్తున్నాం. రూ. 1000 కోట్ల భారం పడినా ఆక్వా రైతును అదుకునేలా చర్యలు చేపట్టాం. ఆక్వా ఫీడ్ కూడా కేజీకి రూ.9 చొప్పున ధర తగ్గించేలా కంపెనీలతో మాట్లాడాం. ఆక్వాకు కొత్త మార్కెట్లను అన్వేషించేలా కేంద్రంతో సంప్రదింపులు జరిపాం. ప్రత్యామ్నాయంగా దేశీయంగా వినియోగాన్ని పెంచేలా చూస్తాం. మెరైన్ ఎకానమీని పెంపొందించడంలో భాగంగా సీవీడ్ కల్చర్ పై కూడా దృష్టి పెడుతున్నాం. ఈ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. సీవీడ్ ద్వారా పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జించే అవకాశం ఉంటుంది" అని సీఎం చెప్పారు.

**రాష్ట్రానికి అతి పెద్ద ఆదాయ వనరు వ్యవసాయ రంగమే**

"రాష్ట్రంలో 35 శాతం జీఎస్డీపీ వ్యవసాయ ఆధారితంగానే వస్తోంది. వ్యవసాయ రంగం ద్వారా రూ. 5.17 లక్షల కోట్లు, పారిశ్రామిక రంగం ద్వారా రూ. 3.40 లక్షల కోట్లు, సేవల రంగం ద్వారా రూ. 6.12 లక్షల కోట్ల గ్రాస్ వాల్యూ ఎడిషన్ వస్తోంది. ఒక్క పశు సంవర్ధక రంగం నుంచే రూ.1.95 లక్షల కోట్ల జీవీఏ వస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగం నుంచి రూ. 17.12 లక్షల కోట్ల జీవీఏను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రంగాల్లో 17.11 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆహార అలవాట్లు మారుతున్నాయి. దీనికి అనుగుణంగానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాల్సి ఉంది.

రాష్ట్రంలో లైవ్ స్టాక్ ద్వారా 19 లక్షల మందికి నేరుగా జీవనోపాధి కలుగుతుంది. భవిష్యత్తులో అతిపెద్ద ఆర్థిక లావాదేవీలకు ఆస్కారం ఉన్న రంగంగా లైవ్ స్టాక్ ఉంటుంది. ఉద్యాన రంగం రాష్ట్రంలో రెండో గేమ్ చేంజర్ గా మారుతుంది. 18.57లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు పండిస్తున్నాం. కూరగాయలు, పండ్లు, మసాలా దినుసులు తదితరాలను పెద్ద ఎత్తున పండించుకునే అవకాశం ఉంది. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చే రంగాలుగా మారతాయి. 2029 నాటికి రాష్ట్రంలో ఉద్యాన పంటలను 25 లక్షల హెక్టార్లకు పెంచుతాం. సమీప భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ దేశానికి హార్టికల్చర్ హబ్ గా మారుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.



## అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్

**విశాఖపట్టణం :** సంకల్పం ఉంటే మంచి పనులు ఎన్ని అయినా చేయవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖలో 28వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. డిజిటల్ ఏపీ సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రముఖ సంస్థల సహకారంతోనే అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఏర్పాటు- చేస్తున్నాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలు వస్తున్నాయి. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నాం అని చంద్రబాబు తెలిపారు. సరైన సమయంలో సరైన నాయకు డిగా ప్రధాని మోదీ వచ్చారు. ప్రజలకు మేలు జరిగే నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా మనమూ మారాల్సిన అవసరముందన్నారు. ఇవాళ ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి వచ్చాయి. ఐటీ రంగంలో భారతీ-యులకు చాలా నైపుణ్యం ఉంది. నాలెడ్జ్ ఎకానమీకి ఆనాడు ప్రాధాన్యం ఇవ్వడం వల్లే హైదరాబాద్‌కు మేలు జరిగింది. తలసరి ఆదాయంలో తెలంగాణ ప్రముఖంగా మారింది. ఇవాళ ప్రపంచంలో ఎక్కడ చూసినా భారతీ-యులే ఉన్నారు. ఐటీ సంస్థల్లో పనిచేస్తున్న భారతీయుల్లో దాదాపు 30 శాతం ఏపీ వారే. ప్రపంచంలోని నలుగురు ఐటీ- నిపుణుల్లో ఒకరు భారత్‌కు చెందినవారు ఉన్నారు. భారతీయ ఐటీ- నిపుణులు ప్రతి నలుగురిలో ఒకరు ఏపీకి చెందినవారే కావడం విశేషం.

# జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్

**అమరావతి :** జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం వస్తుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు .గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశర చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలకు అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ- వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్ , ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ- వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేదల, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు అది మన సమాజ అభివృద్ధికి హామీ'అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరిని ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్‌లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్‌లు, అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. అక్టోబర్ 16న ట్రాన్స్‌పోర్టు లాజిస్టిక్స్ , 200 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తాం. లాస్ట్ వన్ వీక్‌లో షాపింగ్ అండ్ కల్చరల్ ప్రోగ్రాంలు నిర్వహిస్తాం. విలేజ్ సెక్ర-టె-రియట్, రైతు సేవాకేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కోక్కరిని ఏర్పాటు-చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్ , ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్‌లు ఇంటర్వ్యూలు, సెలబ్రెటీ-లతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇక్లూడ్ చేస్తుంది. శాండ్ ఆర్ట్ ఇన్ ఏపీ బీచెస్ నిర్వహిస్తాం. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# "కుయ్.. కుయ్.. మూగబోతోంది

### పసికందు మృతి... ప్రభుత్వంపై జగన్ ఫైర్

### పసికందు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్

### కలెక్షన్లపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదా? అని ప్రశ్న

**అమరావతి :** 108 అంబులెన్స్ సరైన సమయానికి రాకపోవడంతో ఓ పసికందు ప్రాణాలు కోల్పోయిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అత్యవసర సేవలను ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఘటనకు సంబంధించిన వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి, ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. "కుయ్.. కుయ్.. మూగబోతోంది. ప్రజల ప్రాణాలు పోతున్నాయి. ప్రజల ప్రాణాలకు భరోసా ఇచ్చే 108 సర్వీసులకు చంద్రబాబు ప్రభుత్వం ఉరివేస్తోంది. పాడేరు సమీపంలోని ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని ఆస్పత్రికి తరలించేందుకు 108 రాకపోవడంతో ఆటోను ఆశ్రయించాల్సి వచ్చింది. చివరకు ఆటోలోనే ప్రసవం జరిగింది. వైద్యం అందక ఆటోలోనే శిశువు మరణించింది. వైసీపీ హయాంలో అంబులెన్స్‌లు, పట్టణ ప్రాంతాల్లో ఫోన్ చేసిన 15 నిమిషాల్లోగా 108 రావాలన్న నిబంధన ఉంటే, దాన్ని అధిగమిస్తూ 12-14 నిమిషాల్లోనే చేరుకునేవి. గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, 16-17 నిమిషాల్లోనూ, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో చేరుకోవాలని నిబంధన ఉంటే, దీన్నికూడా అధిగమిస్తూ 22 నిమిషాల్లోనే చేరుకుని 108లు సేవలందించాయి. మరి ఎందుకు ఇప్పుడు చేరుకోవడం లేదు? ఫోన్ చేసినా ఎందుకు రావడం లేదు? ప్రభుత్వం అన్నది పనిచేస్తేనేకదా! కలెక్షన్ల మీద తప్ప ప్రజలమీద ధ్యాస ఉంటేకదా!" అని విమర్శించారు.



# కాలుష్యకారక పరిశ్రమలపై దృష్టి పెట్టాల్సిందే

### పారిశ్రామికవేత్తలు పారిపోయేలా ఉండరాదు

### పిసిబిని అడ్డం పెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు

### అధికారులను అప్రమత్తం చేసిన డిప్యూటీ సీఎం



**అమరావతి :** పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే.. కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. కానీ, పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని తెలిపారు. అటవీ, పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శితో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో పవన్ సమావేశమయ్యారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపై మరోసారి సమీక్షించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలు చోటు- చేసుకున్నాయని గుర్తు చేశారు. ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థలలో చోటు- చేసుకున్న ప్రమాదాల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. విశాఖ ప్రాంతంలో ఫార్మా సంస్థలు ఉన్నాయని, వాటిలో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. నిబంధనల అమలులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించిన తొలి రోజుల్లోనే పీసీబీపై సమీక్షించి దిశా నిర్దేశర చేశామని వ్యాఖ్యానించారు. భావితరాలకు సాధ్యమైనంత స్వచ్ఛమైన గాలి, నీరు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్రణ మండలిని బలోపేతం చేయాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది విధులపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పీసీబీని అడ్డుపెట్టు-కొని వ్యక్తిగత ప్రయోజనాలను పొందాలని భావించేవారి

విషయంలో జాగరూకతతో వ్యవహారించాలని దిశానిర్దేశర చేశారు. ఏపీలో పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే... కాలుష్యాన్ని నియంత్రించేలా ముందుకు వెళ్లాలని మార్గనిర్దేశర చేశారు పవన్ కల్యాణ్. అలా అని పారిశ్రామికవేత్తలను పారిపోయే పరిస్థితి తీసుకురాకూడదని చెప్పుకొచ్చారు.

## 25న డీఎస్సీ విజేతలకు నియామక పత్రాలు

### డిప్యూటీ సీఎం పవన్‌ను ఆహ్వానించిన లోకేశ్

**అమరావతి :** డిఎస్సీ విజేతలకు నియాక పత్రాలు అందించే కార్యాక్రమానికి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కోరారు. శాసనసభ సమావేశాల విరామ సమయంలో పవన్ ఛాంబర్‌కు వచ్చిన లోకేశ్.. ఈనెల 25న నిర్వహించే డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగంలో జరిగిన భారీ నియామకం కావటంతో.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా చేయాలని భావిస్తున్నారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్టు- సమాచారం. వైకాపా ఐదేళ్లలో ఒక్క టీ-చర్ పోస్టు కూడా భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు దాదాపు 106 కేసులు వేశారని లోకేశ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. ఏళ్ల తరబడి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేశ్ చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్



**బాన్సువాడ, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** కోటగిరి మరియు పోతంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని వివరించారు. వాటిని ప్రతి ఇంటికి చేరేలా చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు ఒకే తాటిపై నడిచినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కొత్తవారు %-% పాతవారు అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకోవచ్చని అన్నారు. ఇకపుడు ప్రతి గ్రామం, ప్రతి వాడలో కాంగ్రెస్ శక్తిని చాటిచెప్పే విధంగా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. పార్టీ పథకాలను మాత్రమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలను కూడా సక్రమంగా వివరించి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. "కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసినప్పుడు కాంగ్రెస్ తిరిగి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదిస్తుంది. అదే మన లక్ష్యం కావాలి," అని కాసుల బాలరాజు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ హన్మంతు , పోతంగల్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ , కోటగిరి మండల అధ్యక్షులు షహీద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి కొట్టం మనోహర్ , గంధపు పవన్ , కామారెడ్డి జిల్లా మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేక్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి , సాయిలు , మన్సూర్ , రాజు , దత్తు , ధన్ రాజ్ , తయ్యబ్ , ఖాదర్ ,వీరేశం , తదితరులు నాయకులూ పాల్గొన్నారూ

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం, సెప్టెంబర్- 22 :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.

# అడిషనల్ డీసీపీ(అడ్మిన్) గా రామానుజం



**ఖమ్మం సెప్టెంబర్ 22 ( సమయం న్యూస్ )** ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బి.రామానుజం సోమవారం భాద్యతలు స్వికరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య.



**రాయపోల్,సెప్టెంబర్ 22:** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బేగంపేట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయ-పోల్ మండలం ఎల్కల్ గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి(36). వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవాడు. తన కుటుంబంలో జరిగిన తగాదాల కారణంగా మనస్తపం చెంది ఆదివారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఎస్సై మహేందర్ రెడ్డి

# మహమ్మద్ ప్రవక్త ( స ) జీవితమే ఒక సందేశం

- ఇదే సకల మానవుల జీవితాల సాఫల్య మార్గం
- పలువురు ప్రముఖుల ఉవాచ




**ఖమ్మం, సెప్టెంబర్ 22 :( సమయం న్యూస్)** చీకటిలో వెలుగులా , ఎడారిలోఒయాసిస్సుల ఈ ప్రపంచానికి మార్గదర్శకుడి గా ప్రభవించిన మానవాళి చిట్టచివరి ప్రవక్త మహమ్మద్ ( స ) జీవితమే ఒక సందేశం అని ఇదే సకల మానవుల జీవితాలకు సాఫల్య మార్గం మని పలువురు ప్రముఖులు ప్రవచించారు. శనివారం రాత్రి ఏడు గంటల నుండిత్రి 12 గంటల వరకు మహమ్మద్ ప్రవక్త ( స ) జీవితంబి సందేశం అంశంపై ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముజాహిద్ ఇషాతి అధ్యక్షతన , రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్. హుస్సేన్ పరియవేక్షణలోస్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలోజరిగిన ధార్మికలోతొలుత ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ ఉపాధ్యక్షులు , మాజీ రాజ్య సభ సభ్యులు మౌలానా ఉబేద్దుల్లా ఖాన్ అజ్మీ మాట్లాడుతూమదర్ డే, ఫాదర్ డే, చిల్డ్రన్స్ డే , ఇండిపెండెన్స్ డే అంటూ మనం ఎన్నో డే లు జరుపు కుంటున్నాం .... నిజం గా మనం మానవులు అనే స్పృహ తో మాన వత్వం తో సత్ప్రవర్తన కలిగి ఉంటే... సిరాతుల్ నబీ ఒకటే సరిపోతుందన్నారు. పైన చెప్పిన డే లు జరుపుకొనే వారంతా తమ తల్లి తండ్రులను ఎలా చూసు కుంటున్నారని ప్రశ్నించారు. సిరా తుల్ నబీ చేయడం మంచిదే కానీ ఈసందర్భం గా డీ జే లు వాడటం మంచిది కాదని అంటూ ముస్లింలుగా పుట్టడం గొప్ప కాదు ముస్లిం లు గా జీవించడం గొప్ప అన్నారు. ప్రవక్త పుట్టిన రోజుప్రదర్శనలు ఎక్కడనుండిప్రారంభం అయిన కూడా అవ్వీ ఆసుపత్రులు వద్ద ముగిసి పోవాలీ , ఆసుపత్రుల్లో ఉండే రోగుల ను కుల మతాల తేడా లేకుండాఆదుకోవాలని సూచించారు. తనను పుట్టించిన వాడి హక్కులను , తాను పుట్టించిన వారి హక్కు లను నెరవేర్చే వాడే ముస్లిం అని స్పష్టం చేశారు. మహమ్మద్( స ) జీవితం బి సందేశం మనకు ఇదే బోధిస్తుందన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లోని రాంపూర్ ఎంపీమౌలానా మహిబుల్లా నద్వి మాట్లాడుతూ చీకటిలో వెలుగులా, ఎడారిలోఒయాసిస్సుల ప్రభవించిన మహమ్మద్( స) సకల మానవుల కు ఇస్లాం అనే సన్మార్గ దారి చూపిన మార్గ దర్శకుడు అని తెలిపారు. అల్లా ద్వారా ఖురాన్ మాధ్యమం గా మహమ్మద్ (స) జీవితం బి సందేశం ను ఆచరణ రూపంలో మన ప్రస్థానం సాగితే మన జీవితాలు సాఫల్యం చెందుతాయి అని పేర్కొన్నారు. జే ఎన్ యూ మాజీ ప్రొఫెసర్, సూఫీ సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ హాఫీజుర్ రెహ్మాన్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నో పవిత్ర గ్రంథాలు వచ్చాయి ,అంతరించిపోయాయి అలాగే ఎంతో మంది ప్రవక్తలు వచ్చారు , వెళ్లిపోయారు... అల్లా స్వయంగా వాగ్దానం చేసినట్లు ఖురాన్ మాత్రమే ప్రళయం వరకు శాశ్వతంగా ఉంటుందని అదేవిధంగా మహ్మద్ ప్రవక్త ( స ) జీవితం సందేశం కూడా ప్రభావితంగా ఉంటుం దన్నారు. ఖురాన్ చదువుకుంటూ పోతే మహమ్మద్ ప్రవక్తను కూడా చదువుకుంటూ పోయినట్లేనని చెప్పారు. ఒక చరిత్ర విద్యార్థి కు చరిత్రను బోధిస్తుంది , సైన్స్ విద్యార్థికి సైన్స్ పాఠాలను బోధిస్తుంది ఖురాన్ మాత్రమే అన్నారు. ఇస్లాం మార్గంలో ప్రయాణించే వారికి ఎలాంటి ఆటంకాలు ఎదురు కావని తెలిపారు. మౌలానా అనిస్ అహ్మద్ ఆజాద్ ఖాస్మి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఎవరని సామాన్యులను అడిగితే ఫలానా ఆయన కుమారుడు , ఫలానా ఆమె కొడుకు , ఫలానా ఆయన మనవడు అంటూ చెప్పుకోస్తారని నిజానికి ఆయన ఎవరు ? ఏమిటి ఆయనలోని విశేషాలు అనేది స్వయంగా తానే చెప్తానని అల్లా పేర్కొనడం గమనించదగ్గవిశేషం అన్నారు. పగలు సూర్యుడు వల్ల వెలుగురాత్రులు లైట్ల వల్ల వెలుగువలే మానవుల జీవితాలలో వెలుగులు నింపిన వ్యక్తి మహమ్మద్ ప్రవక్త ( స ) అన్నారు. మన ప్రధాన నేరం ఆయన జీవితాన్ని తద్వారా అందించిన సందేశాన్ని మనం ప్రజలలోవ్యాప్తిచేయకపోవడమే అని తెలిపారు. తెలుగు ప్రసంగికులు మౌలానా అబ్దుల్ వస్తా ఆన్ మాట్లాడుతూ మనమంతా ఆదామ్ సంతతి మనలో ఎలాంటి హెచ్చు తగులు లేవు ... మనమంతా ఒకటే ... అనే ప్రబోధించిన మహమ్మద్ ప్రవక్త ( స ) సకల మానవాళి కోసం ప్రభవించిన ఆఖరి ప్రవక్త అని స్పష్టం చేశారు. సభకు ముందు సాయంత్రం ఎఫ్ సీఐప్రాంతం నుండి ఎన్ ఎస్ పి గెస్ట్ హౌస్ వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ తలపె ట్టారు. మహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి , హాఫిజ్ జవాద్ అహ్మద్ , మహమ్మద్ అసద్ , ఎండి. సాధి క్ అహ్మద్, హాఫిజ్కీవుల్లా , ఐక్య సంఘం తెలంగాణ నా యకులు షేక్ . గౌస్ ఉద్దీన్ ,సయ్యద్ కరీం ,షేక్. భాసిత్ అలీ ,షేక్. మహబూబ్ పాషా ,షేక్. అబ్దుల్ రెహమాన్ ,సయ్యద్ రషీద్ , షేక్. గాలిబ్ , షేక్. మహబూబ్పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- బొల్లారం మున్సిపల్‌లో ఘనంగా కలశ యాత్ర
- బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** బొల్లారం మున్సిపల్ పరిధిలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో కలశ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్తరాదికి చెందిన మహిళలు తలపై కలశాలను ధరించి మున్సిపల్ వీధులలో భారీ ఊరేగింపుగా పాల్గొన్నారు. స్థానిక దుర్గామాత ఆలయంలో పవిత్ర జలాలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, శక్తి స్వరూపిణి దుర్గాదేవి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఉత్తరాది ప్రజల ఆచారాలు, సంప్రదాయాలను కొనసాగించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కలశ యాత్రలో పాల్గొన్న మహిళలకు శరన్నవరాత్రి శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, ఆలయ కమిటీ సభ్యులు దీననాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, జె.జె. సింగ్, విజయ్, కార్మిక నాయకులు లఖన్, ఉద్యానంద్, తివారి, హరేరామ్ యాదవ్, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.





**వికారాబాద్,సెప్టెంబర్,22-09(సమయం న్యూస్) :** సోమవారం వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు డి ఆర్ ఓ మంగీ లాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదు లు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు,ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండె%శీ%ట్లు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



**పటాన్ చెరు, జిన్నారం, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** బొల్లారం మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ గారి ఆదేశాల మేరకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొని మాధవని కుంటను శుభ్రపరిచారు. అలాగే హనుమాన్ దేవాలయం నుంచి ఐటిసి కంపెనీ వరకు వెళ్లే మార్గంలో రోడ్డుపైకి విస్తరించి పెరిగిన చెట్ల కొమ్మలను ట్రిమ్ చేసి రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అదే విధంగా 16వ వార్డులోని మార్కెట్ వెనుక భాగంలో ఎక్కువ కాలంగా పేరుకుపోయిన చెత్తను జేసిబి, ట్రాక్టర్ల సాయంతో తొలగించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కూడా స్వచ్ఛత పట్ల అవగాహన పెంచుకుని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. శుభ్రతా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యకర వాతావరణం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది చురుకుగా పాల్గొని శుభ్రతా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

23-09-25 Samayam_Layout 1 9/23/2025 3:46 AM Page 7



# బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**కొత్తగూడెం సెప్టెంబర్22( సమయం న్యూస్). :** జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పట్టణం, మండల కేంద్రం, గ్రామాల్లో సద్దుల బతుకమ్మ కార్యక్రమాల కోసం తగిన ప్రదేశాలను గుర్తించి, ముందుగానే లైటింగ్, సౌండ్ సిస్టమ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొనేందున భద్రతా చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నదులు, చెరువులు, వాగులు, జలాశయాల వద్ద జరిగే బతుకమ్మ నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఇరిగేషన్ శాఖ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ సమగ్రమైన బందోబస్తు, చర్యలు చేపట్టాలని, రెస్క్యూ టీంలను అప్రమత్తంగా ఉంచాలని సూచించారు. ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది, అంబులెన్స్, అత్యవసర ఔషధాలను వేడుకల ప్రాంగణాల్లో సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర పండుగగా బతుకమ్మ ప్రత్యేక గుర్తింపు పొందిందని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలలో కూడా బతుకమ్మ వేడుకలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. శుభ్రత, భద్రత, సాంప్రదాయ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చి జిల్లా మొత్తం పండుగ వాతావరణంలో కళకళలాడేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత

- **పటేల్ గూడ లో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన**
- **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** పటేల్ గూడ లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని పటేల్ గూడా సిద్ధార్థ ఎంక్లేవ్ కాలనీలో మాజీ ఎంపీపీ దేవానంద్ 5 లక్షల రూపాయలు సొట్ట నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పటేల్ కూడా గ్రామ పరిధిలోని ప్రతి కాలనీలో మౌతిక వసతుల కల్పనకు ప్రతిమ ప్రాధ్యాన్ని తీస్తున్నామని తెలిపారు అభివృద్ధికి ప్రత్యేకంగా పటేల్ కూడా తీర్చిదిద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నితీశా శ్రీకాంత్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరి పైన ఉండాలి

- **రాష్ట్రాన్ని పెద్దమ్మ తల్లి ఆదుకోవాలి.**
- **శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ జగదీశ్వర్ గౌడ్ మొక్కుబడి.**



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 22 సమయం న్యూస్ .:** శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై శేరిలింగంపల్లి ప్రజలందరిపై ఉండాలనిఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేయనున్న ఆలయ ద్వారం పూజ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,నియోజకవర్గం నాయకులు,స్థానిక ప్రజలతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ సంయుక్తంగా పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,పట్వారీ శశిధర్,రవి,జిల్లా గణేష్,ప్రభాకర్,సమ్మ రెడ్డి,సంగమేష్,రెహ్మాన్,శివ,వాసు, తిరుపతి,మోహన్ రెడ్డి,శ్రీనువాస్ గౌడ్,మహిళా కాంగ్రెస్ శ్రీదేవి,శిరీష సత్తూర్,మానెమ్మ,అరుణ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు..

# బిజెపి నాయకులు ఆ సత్య ప్రచారాలు మానుకోవాలి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 22 :** ఈ సందర్భంగా నాయకులు వార్డ్ అధ్యక్షుడు దాకాని బిక్షపతి, నాయకులు మన్నె వెంకటేష్, మెతుకు సాయి బాబా మాట్లాడుతూబిజెపి నాయకుల్లారా ఖబర్దార్ నాలుకలను అదుపులోకి పెట్టి మాట్లాడండి లేకుంటే నాలుకలను కోస్తాం రాజకీయ లబ్ధి కోసం మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ ప్రజ్ఞాపూర్ ఊర చెరువును వాడుకోవడం దుర్మార్గం మీ హయాంలోనే మీరు అవినీతి మత్తులో జోగుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను మీ హయాంలోనే మూసి వేయడం జరిగింది మీరు గడిచిన మూడు నెలలలో మూడు పార్టీలు మారిన దరిద్రపు రాజకీయం మీది మీ రాజకీయ లబ్ధి కోసం మచ్చలేని తెల్ల కాగితం లా ఉన్న మా నాయకుని పేరు వాడితే హీరో అవుతావు అనుకున్నావేమో గాని మీకు ప్రజలు గత ఎన్నికలలోనే డిపాజిట్లు రాకుండా చేశారు మీకు రాజకీయంగా రిటైర్మెంట్ ఇచ్చేశారు గతంలో బట్టల మిల్లు కబ్జా, ప్రజ్ఞాపూర్ యాదవుల భూమి ఖబ్జా, ఎవరో ప్రజలకు తెలుసని మా ప్రజ్ఞాపూర్ గ్రామాన్ని వాడుకొని రాజకీయం చేస్తే రాబోయే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా మేము హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా మీ వక్రబుద్ధిని మార్చుకొని మీ ఎంపీ రఘునందన్ రావు గారితో నిధులు మంజూరు చేయించి మీ హయాంలో ప్రజ్ఞాపూర్ ఊర చెరువు కాలువలను ఊహించిన మీరు తిరిగి కాలువలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాంకార్యక్రమంలో అధ్యక్షుడు మల్లేశం, ఎలా వెంకటేశం, వంగరి నాగరాజు, అంకులూరి ఉపేందర్ గౌడ్, క్యాసారం కృష్ణ, కాటు కళ్యాణ్, మల్లన్న మహేష్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు

**తాండూరులో నపారాతి వ్యాపారులు సజావుగా సాగేందుకు,**

# వాణిజ్య పరంగా అభివృద్ధి చెందేందుకు తన వంతుగా కృషి చేస్తా

**- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



**వికారాబాద్, సెప్టెంబర్,22-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ స్టోన్, క్వారీస్ మర్చంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం,సభ్యులు శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. తాండూర్ లో నాపరాతి వ్యాపారాలు సజావుగా సాగేందుకు, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందేందుకు తన వంతుగా కృషి చేస్తానని మహేందర్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. గతంలో తాను రెండు పర్యాయాలు మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్మర్చంట్స్ అసోసియేషన్ కు అంది ంచిన సహాయ సహకారాలను మహేంద్ర రెడ్డి గుర్తు చేశారు. అందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. తాండూర్ ప్రాంత అభివృద్ధికి మహేందర్ రెడ్డి చేసిన సేవలు చీరస్మరణీయమని వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ స్టోన్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావుఫ్,సబ్ సెక్రటరీ జుబేర్ లాల, ట్రెజరర్ జాయినోద్దీన్, ప్రెసిడెంట్ నయీామ్ ఆపు, సెక్రటరీ కుంచెం మురళి, జైన్ సెక్రటరీ హాబీబీ లాల, మెంబర్స్,తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపాలిటీలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



**జిన్నారం, సెప్టెంబర్ 22(ప్రజాదర్బార్) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ఆలయాలలో సోమవారం నుండి శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. జిన్నారం గ్రామంలో గల ఏడుపాయల వన దుర్గ ఆలయంలో అర్చకుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే జంగంపేట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కూడా ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాలను సుందరీకరించేందుకు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది. రాత్రి వేళల్లో వెలుగుల కాంతులతో ఆలయ ప్రాంగణాలు మరింత అందంగా మారి భక్తులను ఆకట్టుకుంటున్నాయి. జిన్నారం గ్రామంలో అనేకమంది యువకులు అమ్మవారి దీక్ష తీసుకుని ఉత్సవాల సమయంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ పూజా కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం. ఆలయ కమిటీలు, గ్రామ పెద్దలు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పండుగ సందర్భంలో భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి. గ్రామాల్లోని ప్రజలు శరన్నవరాత్రి ఉత్సవాలను కుటుంబ సమేతంగా దర్శనాలు చేసుకుని ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆరాధన కొనసాగనుందని ఆలయ అర్చకులు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభంతో జిన్నారం, జగంపేట గ్రామాలు భక్తి, ఆధ్యాత్మికతతో నిండిపోతున్నాయి.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మాజీ వార్డ్ సభ్యులు నార బోయిన కుమార్**



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన గుండెపోటుతో మృతి చెందాడు. గడ్డపోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు నారబోయిన కుమార్ మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో హాజీ వార్డు సభ్యులు నారబోయిన శ్రీరాములు, నార బోయిన శ్రీనివాస్, మాదారం భాస్కర్, బేకరీ గణేష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఆవరణ లో బతుకమ్మ సంబరాలు.



**హైదరాబాద్ సెప్టెంబర్ 22( సమయం న్యూస్). :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆవరణలో ఈరోజు జరిగిన శాసనమండలి సచివాలయ ఉద్యోగుల బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసన పరిషత్ చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్, శాసనపరిషత్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, అధికారులు.

# తాగునీటి సరఫరాలో అంతరాయాం.

**హైదరాబాద్ సెప్టెంబర్22( సమయం న్యూస్). :** హైదరాబాద్ నగరానికి తాగునీరు సరఫరా చేసే మంజీరా ఫేజ్–2 లో కలబ్ గూర్ నుంచి హైదర్ నగర్ వరకు ఉన్న 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు వివిధ ప్రాంతాల్లో భారీ లీకేజీలు ఏర్పడ్డాయి. ఈ లీకేజీలను అరికట్టేందుకు తేది. 24. 09. 2025, బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా తేది. 25. 09. 2025, గురువారం ఉదయం 6 గంటల వరకు మరమ్మతు పనులు చేపట్టనున్నారు. 24 గంటలు కింద పేర్కొన్న కొన్ని ప్రాం తాల్లో లో ప్రెజర్ తో నీటిసరఫరా, మరికొన్ని ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలుగుతుంది.

అంతరాయం ఏర్పడే ప్రాంతాలు:

1. ఓ అండ్ ఎం డివిజన్ 17: ఆర్సీ పురం, అశోక్ నగర్, జ్యోతి నగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, మియాపూర్.
2. ఓ అండ్ ఎం డివిజన్ 22: బీరంగూడ, అమీన్ పూర్.
3. ట్రాన్స్ మిషన్ డివిజన్ 2: ఆఫ్ టేక్ పాయింట్స్, బల్క్ కనెక్షన్లు.
4. ఓ అండ్ ఎం డివిజన్ 6: ఎర్రగడ్డ, ఎస్.ఆర్.నగర్, అమీర్ పేట్.
5. ఓ అండ్ ఎం డివిజన్ 9: కేపీహెచ్ బీ కాలనీ, కూకట్ పల్లి, భాగ్యనగర్ కాలనీ ప్రగతి నగర్ కాబట్టి.. పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోగలరని కోరడమైనది.

# మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ ను విమర్శిస్తే సహించేది లేదు

- అక్రమ వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంది మీరు కాదా..?
- అక్రమ వెంచర్ల వల్ల అమాయక ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు
- చెరువు నీటి అలుగుకు అడ్డుకట్ట వేసింది మీరు కాదా..?
- ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించావ్.



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 22 :** అక్రమ వెంచర్లు చేసి అమాయక ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని, చెరువు నీటి అలుగుకు అడ్డుకట్టలు వేసింది మీరే అని ప్రజలందరికీ తెలుసని బిజెపి యువ నాయకుడు గాడిపల్లి అనూప్ అన్నారు,గజ్వేల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ స్వగృహంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్,బీజేపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ప్రజలకోసం నిత్యం శ్రమిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్న నాయకుడు అని,ప్రజ్ఞాపూర్ ఊర చెరువు మత్తడి నిండి నీరు రోడ్డు మీద రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు సమస్య పరిష్కారం చేయాలని నిరసన వ్యక్తం చేస్తే,అతనిపై అవాకులు చవాకులు మాట్లాడిన వంటేరు విజయవర్ధన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని,హెచ్చరించారు,ఇకపై మా పైన బీజేపీ మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు, ఏ అర్హతతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ప్రెస్ మీట్ పెట్టారని, బి ఆర్ ఎస్ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు,ఊర చెరువు నీరు రోడ్డు మీదికి రావడం మీ వెంచర్ వల్లే అని ఇటీవల మీ వెంచర్ కు వెళ్ళే రోడ్డు జెసిబి తో తవ్వించింది నిజం కాదా అని అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చారి,కమ్మరి శ్రీను, నాయిని సందీప్,గాడిపల్లి బలరాం,

# జిపికి నిధులు లేవు,జిపి కార్మికులకు జీతాలు లేవు

- పండుగ పూట సఫాయి కార్మికులు పస్తులేనా
- వెంటనే పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు విడుదల చేయాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 22 :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా వాళ్ళ కుటుంబాలు ఎలా గడుస్తాయని. వెంటనే మూడు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో బతుకమ్మ దసరా పండుగ పెట్టుకొని గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుంటే పండుగ ఏర్పాట్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎలా చేస్తారని ప్రశ్నించారు బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో చెరువుల వద్ద లైట్లు బతుకమ్మ వేసే ఏర్పాట్లకు సంబంధించిన డబ్బులు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవ పండుగ అయిన బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఏర్పాటు చేయాల్సింది పోయి ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఒక రూపాయి కూడా పంపలేదని అన్నారు నిన్నటి నుండి గ్రామాల్లో బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యాయి కానీ చెరువుల దగ్గర కనీస ఏర్పాట్లు కూడా నిధులు లేక ఎక్కడ చేయలేకపోయారు ఈ వర్షాకాలంలో విష జ్వరాలు ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులు పనులు చేశారు పండుగ సందర్భంగా వాళ్లకు బట్టలు లేవు జీతాలు లేవు పండుగను కార్మికులు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు ప్రభుత్వం గ్రామ పంచాయతీల కనీస అవసరాలు తీర్చకుండా డబ్బులు కేటాయించకుండా ముద్దు నిద్రపోతుందని విమర్శించారు వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు బతుకమ్మ ఏర్పాట్లకు నిధులు కేటాయించాలి అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసున్నామని అన్నారు లేని పక్షంలో జిపి కార్మికులకు అండగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# పాపిరెడ్డి కాలనీలో రవి యాదవ్ సమస్యల తక్షణ పరిష్కారం.

- 106 డివిజన్ కార్పొరేటర్ కనబడుటలేదు.
- అందుకే వెతుకుతున్నాం.,



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 22 సమయం న్యూస్. :** శేరిలింగంపల్లి 106 డివిజన్ కార్పొరేటర్ కనబడడం లేదని స్థానికల ద్వారా తెలిసింది. పిల్లలు రోడ్ల పైన నడిచే ప్రసక్తే లేకుండా ఉందని ప్రమాదాలకు నిలయంగా ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని గుంతల మాయమైన రోడ్లలో నడుస్తున్నారని రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇంతటి దౌర్భాగ్యపు పనులు ఏ నియోజకవర్గంలో కూడా కనబడలేదని కార్పొరేటర్ ను దుయ్యబట్టారు, చిన్న చాప కు పెద్ద చేప తోడుగా ఉన్నట్లు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే నామ్ కే వాస్తే గా పనులు చేస్తూ ముసి ముసి నవ్వులతో విషపు మాటలు మాట్లాడే ఎమ్మెల్యే అన్ని పనులను పెండింగులో కేవలం బ్రతకడానికి మాత్రమే నేర్చుకున్నాడని స్పష్టంగా తెలుస్తోందన్నారు, గొంతు నిండా ప్రజల మీద కల్మషం పెట్టుకుని రాజకీయం చేస్తే సరిపోదని షేర్ లింగంపల్లి నియోజకవర్గంలోనే కాకుండా తెలంగాణ 33 జిల్లాలలో ఆయనకు మించిన రాజకీయ సీనియర్ నేతలు ఉన్నారని సూచించారు, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు మూడు చెరువుల నీళ్లు తాపే పరిస్థితి వస్తుందని అన్నారు, తప్పకుండా బి ఆర్ ఎస్ పార్టీ నుండి తనకు సీటు దక్కుతుందని. మీడియాతో పాటు ప్రజలు తనకు సంపూర్ణమైన అండ ఉందని స్పష్టం చేశారు, అవినీతితో రాజ్యమేల ఎమ్మెల్యేని వింకెన్ని రోజులు చేస్తావు, నీ నుండి కాకుండా అయిపోయింది ఆస్తులను రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాలని స్పష్టంగా ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు, నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీలో సోమవారం మన బస్తి బాట" కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఒక తక్షణ సమస్యను పరిష్కరించారు.సమస్య, పాపిరెడ్డి కాలనీలోని చిన్న అండర్ రైల్వే బ్రిడ్జ్ రోడ్ పై వర్షపు నీటి కారణంగా బురద ఏర్పడి, ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు. పాఠశాలకు వెళ్లే పిల్లలు జారిపడే అపాయం ఏర్పడింది.తక్షణ చర్య, రవి యాదవ్ ఈ సమస్యను నేరుగా చూసి, తక్షణంగా,స్వంత ఖర్చుతో మట్టి ఏర్పాటు చేయించారు, రోడ్‌ను సంపూర్ణంగా శుభ్రపరచించారు, సురక్షితమైన రహదారిగా మార్చారు.ఇప్పుడు ఈ రహదారిపై ప్రయాణిస్తున్న యాత్రికులు. పాఠశాల విద్యార్థులు ఎటువంటి అసౌకర్యంతో ప్రయాణించగలుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# బతుకమ్మ పండుగ ఏర్పాట్లు పకడ్బందీగా చేయండి

- జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :**ఈ నెల 29న జరిగే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు, తిమ్మక్క చెరువు, రామచంద్రపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం, తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయాలని, విద్యుత్ లైట్లు, బార్కెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల్లో బతుకమ్మ విడిచే సమయంలో పూర్తిస్థాయి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 22 సమయం న్యూస్. :** తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 21 పెత్ర అమావాస్య రోజు నుంచి ఘనంగా ప్రారంభం కానుంది. 9 రోజుల పాటు గౌరీదేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. ఈ నేపథ్యంలో తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మగా అమ్మవారిని పూజిస్తారుబతుకమ్మను పేర్చడానికి ముందు రోజే మహిళలు భక్తిశ్రద్ధలతో పొలాలు, చెట్లు, గట్లు తిరుగుతూ అందమైన రంగు రంగుల పూలను కోసి తీసుకొస్తారు. మొదటి రోజున బతుకమ్మను పేర్చే పూలలో ప్రధానంగా తంగేడు, గునుగు, తామర, చామంతి పూలు, బంతి పూలు, సీత జడలు ఎక్కువగా ఉపయోగిస్తారు. మొదట తంగేడు పూలు అమర్చిన తర్వాత రంగుల ఆధారంగా ఇతర పూలను అమరుస్తారు. అయితే.. ముందు రోజే తెంపుకొచ్చిన ఈ పూలను వాడిపోకుండా నీటిలో వేసి ఉంచుతారు.. చేయడం్ల పూలు నిద్ర చేస్తాయి. అందుకే అమర్చే బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మ అంటారు.

## మండలానికి బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలిమంజూరు



**వెల్దుర్తి సెప్టెంబర్ 22,(సమయం న్యూస్):**వెల్దుర్తి మండల గ్రామ శివారులో సర్వేనెంబర్ 1231, లో ఉన్న 8 ఎకరాల విస్తీర్ణం గల భూమిని జిల్లా కలెక్టర్ మెదక్ ఆదేశాల మేరకు మేరకుజిల్లా కలెక్టర్ మెదక్ గారు ఆదేశాముల మేరకు బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కొరకై మంజూరు చేయడం జరిగింది. ఇట్టి భూమిని సోమవారం వెల్దుర్తి మండల తహసిల్దార్ బాల లక్ష్మి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ మెదక్, వారికి స్వాధీన పరచడం జరిగినది. అని మండల తాహాసిల్దార్ తెలిపింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, సర్వేయర్, జిల్లా కోఆర్డినేటర్ గౌతమ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## బొంతపల్లి భద్రకాళి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య ఆధ్వర్యంలో ఉదయం అర్చకుల పర్యవేక్షణలో చండీ హెూమం నిర్వహించడంతో ఉత్సవాలకు శుభారంభం లభించింది. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. ఆలయ ప్రాంగణం ప్రత్యేక అలంకరణలతో కళకళలాడగా, భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, శరన్నవరాత్రి సందర్భంగా ప్రతిరోజు అమ్మవారు భిన్నరూపాల్లో దర్శనమిస్తూ ప్రత్యేక పూజలు, హెూమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## లైసెన్స్ సర్వేర్లకు సంపూర్ణ శిక్షణ.ల్యాండ్ రికార్డ్స్ అండ్ సర్వే రికార్డులపై అవగాహన



**బొంరాస్ పెట్,మండలం, సెప్టెంబర్ 22-09(సమయం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా శిక్షణ తీసుకుంటున్న లైసెన్స్ సర్వేలకు,సర్వే మరియు సంబంధిత రికార్డు తయారీ పై ప్రభుత్వ సర్వేయర్ మహేష్ కుమార్ శిక్షణ అందిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పెట్% దుద్యాల (ఉమ్మడి మండలం) తాహసిల్దార్ కార్యాలయంలో మొదటి విడత కింద 9 మందికి శిక్షణ ఇస్తున్నారు.భూ భారతి చట్టంలో పట్టా ల్యాండ్ మరియు అసైన్డ్ ల్యాండ్ ,ల్యాండ్ అక్విజెషన్, డిమార్కసన్, లొకేషన్స్ స్కెచ్, మోకా పంచనామా, సాంకేతిక అనుసంధానం ఎలా తయారు చేయాలని అంశంపై శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ పూర్తయిన సర్వేలకు అసైన్మెంట్స్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రభుత్వం నుండి లైసెన్స్ ను అందజేయనున్నారు. ఈ విధానం అమలుతో రైతులకు భూ సంరక్షణ, న్యాపరమైన ఆధారాలు/సేవలు అందుకోవడానికి చాలా వెసులుబాటు లభించనుంది.

# అరికెపూడి డబుల్ బెడ్ రూముల ఇండ్ల మాట ఎక్కడుంది.

- ఆంధ్ర వాళ్లకు ఇండ్లు.
- తెలంగాణ వాళ్లకు అద్దె ఇండ్ల...?
- నిరుపేదలకు గూడు కల్పించడంలో విఫలమయ్యావు...
- బతుకుదెరువు కోసం ఎమ్మెల్యే పదవి చేస్తున్నావా.?



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 22 సమయం న్యూస్.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కొల్లూరు. తెల్లాపూర్. గుల్మోర్ పార్క్. అమీన్పూర్. పరిసర ప్రాంతాలలో అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే సదుద్దేశంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరిట దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడించింది, ఇందులో చాలామంది నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్న నేటి వరకు ఒక్క పేదోడికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడంతో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై కన్నెర్ల చేశారు, గతంలో ఈయన పేరిట వెయ్యి ఎకరాల భూమి విషయమై ఓ టీవీ ఛానల్ లో వచ్చిన కథనాన్ని ప్రజలు విని ముక్కు మీద వేలు ఏసుకుంటున్నారు. ఈయన సంపాదించుకోవడానికి ఎమ్మెల్యే అయ్యాడా ప్రజల సమస్యలను అయ్యాడా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి, ఎవ్వరు చూసినా పదవులు పక్కకు దొబ్బేశారు, బజారునపడ్డారు, ఆరోపణలు విమర్శలు అన్నిటికీ సిగ్గు విడిచి కుల సంఘాల పేరిట కోట్లాది రూపాయల భవనాలను నిర్మించి రాజరికం ఏలుతామన్నట్లుగా వ్యవహరించి ప్రభుత్వ భూములను కబ్జా చేసిన లూజ్ ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు, ఎవరి కుల సంఘం వారికే మద్దతు ఇస్తుంది కానీ ఇతర కులానికి మద్దతు ఇస్తుందా... ఇలాంటి పరిస్థితులలో కులాల పేరిట స్థలాలు ఆక్రమించే గనులు పుట్టుకొచ్చారని ఇలాంటి ఎసరు ముఖ్యమంత్రికి తగులుతుందని భావిస్తున్నారు, అసలు కుల సంఘాలు ఎవరికి కావాలి... ఎవరి కుల సంఘం ఎవరికి సహాయపడుతుంది. ఎవరి డప్పు వాళ్లే కొట్టుకుంటున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు ఖాళీ స్థలాలను కబ్జా చేసి నీటుగా తెల్ల బట్టలు వేసుకుని బజార్లలో సెల్యూట్ కొట్టించుకుంటున్నారు. ఇదేం రాజకీయం ఎమ్మెల్యే గారు.. సమస్యలతో తల్లడిల్లుతూ వేలాదిమంది ఇండ్లు లేక ఆంధ్ర నుండి బ్రతకడానికి వచ్చి ఎక్కడ ఇండ్లు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తలదాచుకుంటున్నారు, ఇంతే కాక శేరిలింగంపల్లి 106 డివిజన్లోని రాజీవ్ గృహకల్పలో అక్రమంగా పెత్తనం చెలాయించి ఇండ్లను కబ్జాలకు కురిచేసిన వ్యక్తులు ఆంధ్రకు చెందినవారే, ప్రభుత్వ ఉద్యోగాలు ఉండి ఒక్కొక్కరి ఇంటి ముందు రెండు మూడు కార్లు ఉన్నాయని స్పష్టంగా చెప్పవచ్చు, ఇలాంటి వాళ్లు నిరుపేదలు ఎందుకు అవుతారని ప్రభుత్వం ప్రశ్నించడం లేదా..? రాజు గృహకల్పను ఓటు బ్యాంకుగా మార్చుకోవడానికి స్థానిక కార్పొరేటర్ అనవసరమైన వేషాలు వేసి నిరుపేదలకు ఇల్లు లేకుండా చేసి బజారుపాలు చేసిన ఘనత ఈయనకే దక్కిందని భావించవచ్చు, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటుకు వేశారు పెడదామనుకుంటున్న ప్రస్తుత కార్పొరేటర్







గ్రామీణ ప్రాంతాలలో ఉండే వార్డు మెంబర్ కు పడిన ఓట్లు కూడా ఇతనికి పడవు అని స్పష్టంగా ప్రజలు చెబుతున్నారు, ఈయన చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఈయనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఆసన్నమయ్యాయని, ఈయనకు తోడుగా కొంతమంది తోక వెనుక పెరుమాండ్లు అన్న చందంగా వ్యవహరిస్తున్నారే తప్ప అసలు రహస్యాలు బయటపడితే వీళ్ళందరూ చర్లపల్లి జైలుకు పోవచ్చు అని స్పష్టంగా చెప్పవచ్చు, ఇందులో అక్రమనకు గురిచేసిన వాళ్లకు పట్టా సర్టిఫికెట్లు లేవు, అపార్ట్మెంటులో ఒక ఇండ్లను ఖాళీ పెట్టుకుని వాడిని వాళ్ళ సొంత ప్రయోజనాలకు ఉపయోగించు కుంటున్నారని తెలిసింది, ఇంత జరుగుతున్న ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడు, రాజకీయం అంటే ఏమిటో అనుకున్నాడు ఎమ్మెల్యే కానీ అన్ని వ్యవహారాల్లో సాక్షాదారాలతో ప్రజల ద్వారా ఉన్నాయని స్పష్టంగా చెప్పవచ్చు, ముఖ్యంగా ఆ వ్యవహారాల డాటా విలేకరుల దృష్టికి పోయిందని సమాచారం, ఇక ప్రజలు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి ముందు కూర్చుని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసము పొయ్యిలు పెట్టుకొని వంట చేసుకుని వంట వరకు ఆయన ఇంటి ముందే పెడతారని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి, ఓపిక ఉన్నన్నాళ్లే ఒప్పుకున్నాము తప్ప ఓపిక తగ్గిందని ఇక బ్రతకలేమని ప్రజలు భావిస్తున్నారు, ఇంకెన్నాళ్లు బానిస బతుకులు.. ఆంధ్రులకు ఇండ్లు.. తెలంగాణ వాళ్లకు కిరాయిండ్ల.. ఇదేం పాలన రేవంత్ రెడ్డి విచారణ మొదలు పెట్టావా... నీ పార్టీ కెపాసిటీ రక్షించుకునేందుకు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని తీసుకున్నావు తప్ప ఆయన నీకు మొదటికే సరితెస్తాడని స్పష్టంగా తెలుస్తోంది, రాజీవ్ గృహకల్పలో ఉన్నది మెంత్తం పాలమూరు. వనపర్తి. నాగర్ కర్నూలు. వట్టెం. జడ్చర్ల. నియోజకవర్గ ప్రజలే అద్దె ఇళ్లలో జీవనం గడుపుతుంటే వారి పైన చర్యలు తీసుకోకుండా అవగాహన లేని కార్పొరేటర్ ఆందోళనకు ఇండ్లు ఇచ్చి మళ్లీ అదనంగా కట్టుకోవాలని స్థలాన్ని కేటాయించాడు, అట్టి స్థలాలకు ఎలాంటి ఎమ్మార్వో అనుమతులు కూడా లేవని ప్రజలే చెబుతున్నారు, తప్పని పరిస్థితుల్లో అంబులెన్స్. ఫైర్ ఇంజన్ రావడానికి కూడా రోడ్లు మాయం చేశాడని ప్రజలు చెబుతున్నారు, కనీసం వాహన పార్కింగ్లో లేక వాహనాలను మంది ఇండ్ల ముందు పెట్టి అద్దె ఇళ్లలో జీవనం గడుపుకుంటూ పడుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు, ఇంతటి దుర్మార్గమైన ఎమ్మెల్యే కార్పొరేటర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని తొలగించి రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తులను రాబోయే ఎన్నికలలో ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు, చివరకు గోపి చెరువును కూడా ఆక్రమించడానికి అనుమతులు ఇచ్చారు. ఇంత దౌర్భాగ్యమా.... ఒక్కొక్క మహిళా మూడు ఇండ్ల వరకు ఆక్రమించుకొని అద్దెలకు ఇచ్చుకుంటున్నారు. మరి కొందరు ఆంధ్రా వాళ్ళు అదనంగా సామాన్లు పెట్టడానికి పక్క ఇండ్లను ఆక్రమించుకున్నారు, వీరికి స్వయంగా ప్రత్యేక సాక్షి స్థానిక కార్పొరేటర్.. వాస్తవాలను పరిశీలించి పత్రికలలో రాస్తే కొంతమందిని గ్రూపుగా ఏర్పాటు చేసి మద్యం తాపీ జర్నలిస్టుల మీదికి ప్రజల పైకి పంపిస్తాడు, ఇలాంటి వ్యక్తిని తక్షణమే సస్పెండ్ చేసి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని. అలాగే ఇక్కడ పనిచేసే చోట మోట గల్లి లీడర్లను తొలగించి అక్రమించుకున్న ఇండ్లను ఎలాంటి పట్టా సర్టిఫికెట్లు ఉన్నాయి. అనే విషయంలో రెవెన్యూ పోలీస్. హౌసింగ్ బోర్డ్ అధికారులతో సర్వే చేయించాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో అదనంగా కట్టుకున్న ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఎవ్వరి అనుమతులు లేవు అని స్థానిక ఎమ్మార్వో మీడియా దృష్టికి తీసుకువచ్చిన తూతూ మంత్రంగా కార్పొరేటర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ప్రజలు పక్కున నవ్వుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వార్డు మెంబర్ కు ఉన్న అవగాహన లేని వాళ్లను తీసుకువస్తే పేదల పరిస్థితి ఇలాగే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోకపోతే ప్రజలే తిరగబడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమాచారం.

# తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా బతుకమ్మ సంబురాలు


## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**నిజామాబాద్, సెప్టెంబర్ 22( సమయం న్యూస్).:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని, ముఖ్య కూడళ్ళు, జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్, బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలను, నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26న ఎడపల్లి మండలం అలీసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిచడం జరుగుతుందని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని, ప్రతీ రోజు ఒక శాఖ తరఫున బతుకమ్మ పండుగను నిర్వహించాలని, 30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి పారిశ్రామిక వాడలో వ్యర్థ జలాల కాలుష్యం

- అధికారుల నిర్లక్ష్యం - ప్రజల్లో ఆగ్రహం






**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 22,(సమయం న్యూస్)** : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో పర్యావరణ సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. సోమవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా పారిశ్రామిక వాడలోని ఒక పరిశ్రమ రాత్రి వేళల్లో ఎలాంటి నియంత్రణ లేకుండా వ్యర్థ జలాలను వర్షపు నీటి కాలువల్లోకి వదిలేయడం స్థానికుల ఆగ్రహానికి కారణమైంది. వర్షపు నీటితో కలిసిన ఈ రసాయన మిశ్రమ జలాలు చెరువులు, వాగులు, పంటపొలాలకు చేరి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. వ్యవసాయం ఆధారంగా జీవనోపాధి కొనసాగిస్తున్న రైతులు ఈ పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రసాయనాల మిశ్రమంతో పంటలు ఎండిపోవడంతో పాటు భూగర్భ జలాల నాణ్యత కూడా దెబ్బతింటుందనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు, ఈ జలాల ప్రభావం వలన పశువుల ఆరోగ్యం, గ్రామీణ ప్రజల తాగునీటి వనరులపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే సమస్యపై పిసిపి అధికారులు పూర్తిగా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిశ్రమ యాజమాన్యం ఏకపక్షంగా వ్యర్థజలాలను వదులుతున్నా, ఎటువంటి తనిఖీలు లేకపోవడం, చర్యలు తీసుకోవడంలో ఆలస్యం కావడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది. ఒక పెద్ద నిర్వాహకుడి ఆశ్రయం ఉన్నందువల్లే అధికారులు నిశ్శబ్దంగా ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికులు ఈ సమస్యను పర్యావరణానికి, జీవన విధానానికి ముప్పుగా భావిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పట్టించుకోకపోతే పెద్ద స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ సంస్థలు, జిల్లా అధికారులు అత్యవసరంగా జోక్యం చేసుకుని ఈ అక్రమాలను ఆపాలని ప్రజలు కోరుతున్నారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికనరోడ్ సేఫ్టీ డ్రైవ్

- డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 12,276గుంతలను పూడ్చివేత



**హైదరాబాద్, సెప్టెంబర్ 22( సమయం న్యూస్).**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోరోడ్డుభద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, కవర్ రీప్లేస్మెంట్లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 22 సోమవారంనాటికి నగరంలో మొత్తం 14,631 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 12,276గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 12,181 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 95గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

జోన్ల వారీగా వివరాలు:ఎల్.బి.నగర్ జోన్లో 2,611 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.చార్మినార్ జోన్లో 1,976 గుంతలను పూడ్చడం జరిగింది.ఖైరతాబాద్ జోన్లో 1,631 గుంతలను పూడ్చడం జరిగింది.శేరిలింగంపల్లి జోన్లో 1,360 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.కూకట్పల్లి జోన్లో 2,040 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.సికింద్రాబాద్ జోన్లో 2,658 గుంతలను పూడ్చడం జరిగింది. జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండారోడ్డుమరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

# నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీ నిధులు

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ సెప్టెంబర్22( సమయం న్యూస్). :** పట్టణ అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాల (STP ప్లాంట్లు) ఏర్పాటుకు రూ.42 కోట్లు మంజూరయ్యాయని ఆయన శనివారం ప్రకటించారు. పట్టణంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దసరా ఉత్సవాల అనంతరం అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

23-09-25 Samayam_Layout 1 9/23/2025 3:46 AM Page 10



## ఈవీఎం గోడౌన్ ను పరిశీలించిన కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు



**నిజామాబాద్, సెప్టెంబర్ 22( సమయం న్యూస్).:** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈఓ హరిసింగ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి ప్రసాద్ తదితరులు పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు ఉన్నారు.

## జలమండలిలో జలగలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22(సమయం న్యూస్) :** జలమండలిలో అధికారులు తాము పని చేస్తున్న చోటు నుండి కదలడం లేదు. ఉద్యోగంలో చేరింది మొదలు ఇప్పటి వరకు తమ కుర్చీని అంటిపెట్టుకునే ఉంటున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎవరైనా ఉద్యోగి మూడు నుండి నాలుగు సంవత్సరాల వరకు ఒక చోట పనిచేస్తే వారికీ స్థానచలనం కల్పించాల్సి ఉంటుంది. కానీ జలమండలిలో ప్రభుత్వ ఉత్తర్వులకు తిలోదకాలు ఇచ్చేసారు. కొంతమంది ఉన్నతాధికారులు తమ అనునాయులకు కావాల్సిన చోట పోస్టింగ్ లు ఇప్పించడమే కాకుండా వారు అక్కడే పాతుకు పోయే విధంగా వారికీ అన్ని విధాల సహాయ సహకారులు అందిస్తున్నారు. కొంత మంది ఉద్యోగులు ఉన్నతాధికారుల సహకారంతో మంచి పోస్ట్ లో సకల సుఖాలు అనుభవిస్తుంటే ఆ సహకారం లేని ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చాలా ఇబ్బందులను ఎదురుకుంటున్నారు. ఒకే డివిజన్లో పది సంవత్సరాల నుండి పాతుకొని పోయారు. ట్రాన్స్మిషన్ లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి అక్కడే ఉద్యోగంలో చేరి ఇప్పుడు జనరల్ మేనేజర్ స్థాయి కి వచ్చినప్పటికి అతను అక్కడే పనిచేయడం గమనార్హం. అదే కాకుండా మరో నాలుగు డీ జి ఎం లకు ఇంచ్చార్జిగా వ్యవహారిస్తున్నారు. ఉద్యోగులు లేక ఇంచార్జీ ఇచ్చారు అనుకుంటే పొరపాటు. వేరేవారిని రానివ్వరు వారు అక్కడి నుండి కదలరు. హిమాయత్ సాగర్ వద్ద పని చేస్తున్న మరో ఉద్యోగయితే పదహారు సంవత్సరాల నుండి అదే స్థానంలో పని చేస్తున్నారు. ఈయన కూడా మరో నాలుగు డి జి ఎం లకు ఇంచార్జిగా ఉన్నారు. వీరు చేస్తున్న అవినీతి అక్రమాలపై జలమండలిలో కింది స్థాయి వరకు తెలిసినప్పటికి డైరెక్టర్ల అండదండలు వారికీ పుష్కళంగా ఉండడంతో వారు నిమిత్త మాత్రులుగా ఉండిపోతున్నారు. వారు చెప్పినట్టు వినకపోయిన, తమ గురించి మీడియాకు చెప్పిన వారిని వేధింపులకు గురిచేయడం అనేది వీరికి వెన్నతో పెట్టిన విద్య. మునిసిపల్ శాఖ మంత్రిగా ముఖ్యమంత్రే ఉన్నారు కాబట్టి సంస్థ కు చెడ్డ పేరు తెస్తున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గామాత



**భూపాలపల్లి సెప్టెంబర్ 22( సమయం న్యూస్).,** మంజూరునగర్ లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. ఈ రోజు నవరాత్రులు మొదటి రోజు కనకదుర్గా అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు హిమాన్స్ త్రివేది గారు అమ్మవారికి అభిషేకం,అర్చన మరియు మహా చండీ పారాయణం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డి - జ్యోతి గార్లు పాల్గొన్ని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**భూపాల పల్లి సెప్టెంబర్22( సమయం న్యూస్). :** మేరా యువ భారత్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేరా భారత్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు మేరా యువ భారత్ మరియు యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తి గల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను యువజన సంఘాల ప్రతులను తీసుకొని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల మేరా యువ భారత్ కార్యాలయంలో ఈనెల అనగా సెప్టెంబర్ 27 వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు మరిన్ని వివరాల కొరకు 08 70- 29 58 77 6 సంప్రదించండి

# బతుకమ్మ సంబరాలకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ సెప్టెంబర్ 22( సమయం న్యూస్). :** బతుకమ్మ ప్రకృతి పండుగ ప్రకృతిలో దొరికే గునుగా తంగేడు తీరు రుద్రాక్షాలు బంతి చామంతి తీరొక్క పూలతో తీరు తీరు బతుకమ్మను పేర్చి అవే పువ్వులను నీటిలో వేసే ప్రకృతి పండుగ ఇది పర్యావరణ పర్యావరణాన్ని గౌరవించే పండుగ ఈ బతుకమ్మను గౌరమ్మ అని కూడా అంటారు ఈ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టిట్ రాజర్షి షా తెలిపారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య నుండి అశ్వయుజ శుక్ల అష్టమి వరకు తొమ్మిది రోజులు బతకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకుంటారుఈ బతుకమ్మ పండుగను కథలు కథలుగా చెప్పుకుంటారు పూర్వము చోళ రాజు ధర్మాంగుడు అనేవారు ఉండేవారు అతనికి చాలా సంవత్సరాలు సంతానం లేదు ఎన్నో తపస్సులు ప్రార్థనల తర్వాత ఒక ఆడబిడ్డ జన్మించింది ఆ బిడ్డ పేరు బతుకమ్మ అని పెట్టారు బతుకు అంటే జీవితం అమ్మ అంటే స్త్రీ అని అర్థంఅలాగే ఇంకో కథ శివుడితో లేని పార్వతిని గౌరమ్మ బతుకమ్మగా కొలుస్తారు

ఈ పండుగను 9 రోజులు ఘనంగా జరుపుకుంటారు చెరువు కుంటలు నిండి ఆలుగు పరంగా పాడిపంటల తోటి పల్లెలు మురువంగా పల్లె పాటలు పాడి పదుచులు ఆడంగా అంటూ పండు వెన్నెల్లో మహిళలంతా కోలాటమాడుతూ సరదాగా జరుపుకునే పండుగ

మొదటిరోజు. ఎంగిలిపూల బతుకమ్మ

రెండవ రోజు. అటుకుల బతుకమ్మ

మూడవరోజు. ముద్దపప్పు బతకమ్మ

నాలుగవ రోజు. నాన బియ్యం బతుకమ్మ

ఐదవ రోజు. అట్ల బతుకమ్మ

ఆరవ రోజు. అలిగిన బతుకమ్మ

ఏడవ రోజు. వేపకాయ బతుకమ్మ

ఎనిమిదవ రోజు. వెన్న ముద్ద బతుకమ్మ

తొమ్మిదవ రోజు. సద్దుల బతుకమ్మ ప్రతిరోజు తీరోక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి తీరు తీరు నైవేద్యములు రోజుకు ఒక తీరు సమర్పిస్తారు ఈ బతుకమ్మ పండుగ మహిళలు జరుపుకునే పండుగ స్త్రీ శక్తిని చాటే పండుగ



సద్దుల బతుకమ్మ రోజు అమ్మలక్కలంతా పట్టుచీరలు కట్టుకొని ఆడబిడ్డలు పుట్టింటి బిడ్డలంతా పిండి వంటలు చేసి పాటలు పాడుకుంటూ కోలాటమాడుకుంటూ ఊరి చివరి చెరువు కట్ట వరకు వెళ్లి అక్కడ బతుకమ్మను నిమజ్జనం చేస్తారు మా పిల్ల పాపలు పాడిపంటలు సల్లంగా ఉండాలని మల్లొచ్చే ఏటికి మరల రావాలని మహిళామణులంతా మొక్కులు మొక్కి బతుకమ్మను సాగనంపుతారుఈ బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా జిల్లాలో ఆయా సంబంధిత శాఖలలో బతుకమ్మ సంబరాలు రేపటి నుండి ప్రారంభించనున్నారు మొదటగా మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబందించి డెవలప్మెంట్ కార్పొరేషన్ శాఖ లో రేపు సాయంత్రం 4 00 గంటలకు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో బతుకమ్మ పండుగ నిర్వహిం చాలని అన్నారు. మున్సిపాలిటీలు గ్రామాలలో బతుక మ్మ ఆడే ప్రాంతాలు బతుకమ్మను నిమజ్జనం చేసే చెరు వులు ఇతర నీటి వనరుల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, మైక్ ఏర్పాటు చేయాలని, పరిసరాలను శుభ్రపరచాలని, నిమజ్జనం ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. బతుకమ్మ సంబరాలకు కమిటి ని ఏర్పాటు చేయడం జరిగింది అందులో అదనపు కలెక్టర్ ఛైర్మెన్, డెవలప్మెంట్, ప్రజా సంబంధాల శాఖ, రూరల్ డెవ లప్మెంట్, మున్సిపల్, యూత్ శాఖల అధికారులను సభ్యులుగా ఏర్పాటు చేయడం జరిగింది.

## రేపు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం పర్యటన

**మేడారం సెప్టెంబర్ 22(సమయం న్యూస్). :** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుంబిగించింది. ఇంతకాలం మేడారం జాతరకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. జాతర నిర్వహణపై సమీక్షకు సైతం గతంలో ముఖ్యమంత్రులు పెద్దగా శ్రద్ధ చూపేవారు కాదు. తొలిసారిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రోజు మేడారం క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం వెళుతున్నారు.

స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయికి వెళ్లి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. ఆదివాసీ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలున్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. కోట్లాది భక్తులు వచ్చే




జాతర ప్రాశస్త్యానికి తగ్గట్లు భారీ ఎత్తున స్వాగత తోరణాల నిర్మాణంతో పాటు గద్దెల వద్దకు భక్తులు సులువుగా చేరుకోవడం.. గద్దెల దర్శనం... బంగారం (బెల్లం) సమర్పణ.. జంపన్న వాగులో స్నానాలచరి ంచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు. మేడారం అభివృద్ధి పనుల్లో గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ఎటువంటి భంగం కలగవద్దనే కృతనిశ్చయంతో ఉన్న ప్రజా ప్రభుత్వం ప్రతి నిర్మాణం.. ప్రతి కట్టడాన్ని పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా, మేడారం జాతర పూజారులు, ఆదివాసీ పెద్దల సూచనలతో ప్రభుత్వం చేపట్టనుంది. నిర్మాణాల్లో విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లను వాడనున్నారు. పురాతన ఆలయాల పునఃనిర్మాణం, ప్రసిద్ధ ఆలయాల్లో అభివృద్ధి పనుల్లో ప్రసిద్ధుడైన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను మేడారం అభివృద్ధి పనులకు ప్రభుత్వం వినియోగించుకుంటోంది. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు జాతరకు వెళ్లడం... దర్శనాలతో సరిపుచ్చేవారు. మేడారం అభివృద్ధిపై ఏమాత్రం శ్రద్ధ వహించలేదు. ఈసారి అందుకు భిన్నంగా ప్రపంచ పటంలో జాతరకు మరింత వన్నె తేవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఆదివాసీల సంప్రదాయాలు, ఆకాంక్షలకు అద్దంపట్టేలా మేడారం జాతరను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని ఇటీవలే సీఎం అధికారులను ఆదేశించారు. రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు ఏడాది పొడవునా అన్ని రోజుల్లో మేడారం వచ్చి గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరిగింది. వీకెండ్, సెలవు దినాల్లో ఈ రద్దీ మరింత పెరుగుతోంది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన వసతి, సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. మేడారం అభివృద్ధి పనులతో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేయటంతో పాటు ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రభుత్వం ఊతమివ్వనుంది. ఫలితంగా మేడారం సమీపంలో ఉన్న రామప్ప, ఇతర ఆలయాలకు భక్తుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

## సీజ్ చేసిన ఇసుక డంప్ మాయం?

- వారం క్రితం 4డంపులు సీజ్..
- అధికారుల కళ్లుగప్పి డంప్ మాయం

**తిమ్మాపూర్, సెప్టెంబర్22( సమయం న్యూస్):** తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పోలీసు, రెవెన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక డంప్ మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వారం క్రితం అధికారులు అక్రమంగా నిల్వచేసిన నాలుగు డంపులను సీజ్ చేశారు. అయితే వాటిపై నిఘా పెట్టాల్సిన అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొందరు ప్రబుద్ధులు మర్నాడు రాత్రికి రాత్రే డంపును మాయం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని విచారించగా.. 'ఇందిరమ్మ ఇండ్లకు తామంతా ఇసుక పోసుకున్నామనీ, ఆ ఇసుకను అధికారులు సీజ్ చేశారంటూ' గ్రామస్తులు వారికి చెప్పారు.

### కొత్తపల్లిలో ఏసీపీ తనిఖీలు..

ఇసుక డంప్ మాయమైన విషయం తెలుసుకున్న రూరల్ ఏసీపీ కొత్తపల్లిలో డంపులున్న స్థలాలను పరిశీలించినట్లు తెలిసింది. కాగా, ఇప్పటికే వాగు శివారు ప్రాంతాల్లో ఉన్న ఎన్నో ఇసుక డంపులు పోలీసుల అనుమతితోనే ఇసుక అక్రమార్కులు తరలించారనీ, ఈ


డంపును సీజ్ చేస్తున్న అధికారులు (ఫైల్)

డంప్ విషయం సైతం వారికి తెలియకుండా ఎలా ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనా అధికారులు సీజ్ చేసిన డంప్ వారికి తెలియకుండా మాయమవ్వడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది.

11 | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | సమయం | www.epaper.samayamdaily.net

# పాకిస్థాన్‌తో పోటీ ఏంటి?

## టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్

భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఇకపై బిగ్గెస్ట్ రైవలరీ మ్యాచ్ కాదని టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నారు. ఇరు జట్ల గెలుపోటములు తెలుసుకుంటే.. ఇది గొప్ప రైవలరీ అవ్వదని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు పాకిస్థాన్ ఫ్యాన్స్ మండిపోయేట్లు చేస్తున్నాయి.ఆసియా కప్ 2025 సూపర్ 4 రౌండ్‌లో భారత్ తన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో వారు 172 పరుగుల లక్ష్యాన్ని సులభంగా సాధించారు. పాకిస్తాన్‌పై భారత జట్టు భారీ విజయం సాధించిన తర్వాత.. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పాకిస్థాన్ జట్టుపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. పాక్ జట్టుపై చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ విపరీతంగా వైరల్ చేస్తున్నారు. భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ రైవలరీ మ్యాచ్ కాదని.. పాకిస్థాన్ బలమైన జట్టు కాదని ఆయన చేసిన ప్రకటనతో పాకిస్థాన్ ఫ్యాన్స్ అందరూ మండిపడుతున్నారు. ఈ క్రమంలో టీమ్ఇండియా ఫ్యాన్స్ మాత్రం పండగ చేసుకుంటున్నారు. ఆదివారం దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో సల్మాన్ అలీ ఆఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును టీమ్ఇండియా మరోసారి మట్టికరిపించింది. ఈ పరిస్థితిలో మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో ఒక పాకిస్తాన్ జర్నలిస్ట్ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ఒక ప్రశ్నను లేవనెత్తారు. సూర్యకుమార్ ఆలోచించకుండా.. "నేను ఈ ప్రశ్నకు ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. మీరందరూ భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ గురించి ప్రశ్నలు



అడగడం మానేయాలని నేను భావిస్తున్నాను" అని

స్పందించారు. "రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడగా.. గెలుపు-ఓటముల రికార్డు 7-7 లేదా 8-7 అయితే, అది మంచి రైవలరీ మ్యాచ్ అంటారు. అలాంటివి అసలైన మ్యాచ్‌లు. కానీ గెలుపు-ఓటముల రికార్డు 13-0 లేదా 10-1 లాగా ఏకపక్షంగా ఉంటే.. దానిని రైవలరీ మ్యాచ్ అని ఎలా పిలుస్తారు? మేము వారి కంటే మెరుగైన క్రికెట్ ఆడాము" అని టీమ్ఇండియా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ కుండబద్ధలు కొట్టారు. గత ఎనిమిది రోజుల్లో భారత్ రెండుసార్లు పాకిస్థాన్‌ను ఓడించినందున సూర్యకుమార్ కామెంట్స్ ఇప్పుడు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. సూపర్ 4 రౌండ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 171 పరుగులు చేసింది. 172 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 18.5 ఓవర్లలోనే విజయం సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ల కృషితో ఈ విజయం సాధ్యమైంది. పాకిస్థాన్ తరపున సాహిబ్‌జాదా ఫర్హాన్ ప్రశాంతంగా అర్ధ సెంచరీ సాధించాడు. కానీ మిగతా ఆటగాళ్లెవరూ ఆకట్టుకోలేకపోయారు. భారత పార్ట్ టైమ్ బౌలర్ శివమ్ దూబే కీలక వికెట్లు తీసి పాకిస్థాన్ పరుగుల వేగాన్ని తగ్గించాడు. గత 15 ఏళ్లలో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన 31 మ్యాచ్‌లలో భారత్ ఆధిపత్యం చెలాయించింది. 23 మ్యాచ్‌లలో విజయం సాధించింది. టెస్టులు, వన్డేల్లో పాకిస్తాన్ మొత్తం మీద ఆధిక్యంలో ఉండగా.. టీ20ల్లో భారత్ 15 మ్యాచ్‌లలో 11 మ్యాచ్‌లలో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ గణాంకాలు సూర్యకుమార్ యాదవ్ వాదనకు బలం చేకూరుస్తున్నాయి.



## అభిషేక్ శర్మ రికార్డుల మోత..

భారత ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్లో వీర విహారం చేశాడు. ఆదివారం రాత్రి పాక్‌తో జరిగిన మ్యాచులో అభిషేక్ 39 బంతుల్లో 74 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. ఈ ఇన్నింగ్స్ లో తొలి బంతికే సిక్స్ కొట్టి ఔరా అనిపించాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికి రెండు మ్యాచ్‌లలో సిక్స్‌లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. అభిషేక్ నిన్నటి IND vs PAK మ్యాచులో 6 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. ఈ భారత బ్యాట్స్‌మన్ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. దీంతో పాకిస్తాన్ మీద అత్యంత వేగంగా అర్ధ సెంచరీ సాధించిన భారత బ్యాటర్‌గా ఘనత సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌కుగానూ అభిషేక్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ఎంపికయ్యాడు. పాకిస్తాన్తో జరిగిన మ్యాచ్లో తన గురువు యువరాజ్ రికార్డును కూడా అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఎల్లప్పుడూ హై-వోల్టేజ్ పోరు తప్పదు. ఈ మ్యాచ్లో ఆటగాళ్లు భారీ పరుగుల కోసం ప్రయత్నిస్తారు. అదే సమయంలో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకాలు బాదిన ఆటగాళ్లలో 2 దేశాల బ్యాటర్లు ఉన్నారు. ఈ జాబితాలో మహ్మద్ హఫీజ్ నెంబర్ వన్ గా ఉన్నాడు.భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్లో అత్యంత వేగంగా అర్ధ శతకం సాధించిన రికార్డు పాకిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ హఫీజ్ పేరిట ఉంది. హఫీజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా 23 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్ పాకిస్తాన్తో నిన్న జరిగిన మ్యాచ్లో దాదాపు 190 స్ట్రైక్ రేట్‌తో 74 పరుగులు చేశాడు. అభిషేక్ కేవలం 24 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు.భారత ఆల్ రౌండర్ బ్యాటర్ యువరాజ్ సింగ్ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. యువరాజ్ 2012లో అహ్మదాబాద్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 29 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. పాకిస్తాన్ బ్యాటర్ ఇఫ్తిఖర్ అహ్మద్ ఈ జాబితాలో 4వ స్థానంలో నిలిచాడు. ఇఫ్తిఖర్ 2022లో మెల్‌బోర్న్ వేదికగా భారత్‌తో జరిగిన మ్యాచ్లో 32 బంతుల్లో అర్ధ శతకం బాదాడు. పాకిస్తాన్ బ్యాటర్ మిస్బా ఉల్ హక్ ఈ జాబితాలో 5వ స్థానంలో ఉన్నాడు. 2007లో డర్బన్లో జరిగిన మ్యాచులో మిస్బా 33 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు.పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచులో వేగంగా హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్ గా నిలిచాడు. అంతర్జాతీయ టీ20ల్లో తొలి బంతికే సిక్సర్లు రెండు మ్యాచులలో కొట్టిన తొలి భారత బ్యాటర్ అభిషేక్. దాంతో పాటు అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్ కూడా ఇతడే. టీ20ల్లో ఎదుర్కొన్న అతి తక్కువ బంతుల్లోనే 50 సిక్స్‌లు బాదిన రికార్డు సాధించాడు. తాను ఎదుర్కొన్న 331 బంతుల్లో అభిషేక్ శర్మ 50 సిక్సర్లు బాదాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ బ్యాటర్ ఎవిన్ లూయిస్ (366 బంతుల్లో) పేరిట ఉండేది. ఈ జాబితాలో 3వ స్థానంలో రస్సెల్, 5వ స్థానంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు.

## బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు

### భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్

ఆసియా కప్ 2025లో భాగంగా భారత జట్టు పాకిస్తాన్‌ను వరుసగా రెండో సారి ఓడించింది. సూపర్-4 మ్యాచ్ లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు ముఖ్యంగా అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ పాకిస్తానీ బౌలర్లను స్లెడ్జ్



చేయడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది. క్రికెట్లో బౌలర్ బ్యాటర్‌ను రెచ్చగొట్టడం సాధారణం. కానీ ఈ సారి బ్యాటర్లు దీటుగా బదులిచ్చారు. ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. పాకిస్తాన్ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 171 పరుగులు చేసింది. ఇది మంచి స్కోరే అయినప్పటికీ భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి బంతి నుంచే పాకిస్తానీ బౌలర్లపై దాడి చేయడం మొదలుపెట్టారు.ఇన్నింగ్స్ మొదటి బంతిని సిక్సర్ కొట్టిన తర్వాత అభిషేక్ శర్మ పాక్ పేసర్ షాహీన్ అఫ్రిదిని స్లెడ్జ్ చేశాడు. దీనికి ప్రతీకారంగా, తర్వాతి ఓవర్లో గిల్ రెండు ఫోర్లు కొట్టి, షాహీన్ వైపు చూస్తూ ఏదో అన్నాడు.ఐదో ఓవర్లో హారిస్ రౌఫ్ బౌలింగ్ చేస్తున్నప్పుడు.. మొదట అతను అభిషేక్‌ను రెచ్చగొట్టడానికి ప్రయత్నించాడు. అయితే గిల్ ఆ ఓవర్ చివరి బంతికి ఫోర్ కొట్టిన తర్వాత రౌఫ్‌ను స్లెడ్జ్ చేశాడు. ఆ తర్వాత నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న అభిషేక్ కూడా రౌఫ్‌తో వాగ్వాదానికి దిగాడు. అంపైర్ మధ్యలో వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు.ఈ ఘర్షణల సమయంలో కామెంటరీ చేస్తున్న భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా ఆశ్చర్యపోయాడు. "బహుశా ఇది మొదటిసారి అనిపిస్తుంది. బ్యాటర్లే బౌలర్‌లను స్లెడ్జ్ చేస్తున్నారు" అని ఆయన తన కామెంటరీలో పేర్కొన్నాడు. సాధారణంగా, బౌలర్లు బ్యాటర్ల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తారు, కానీ ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఆటగాళ్ల అహంకారానికి భారత బ్యాటర్లు తమ బ్యాట్‌తోనే కాకుండా, మాటలతో కూడా సమాధానం ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పాకిస్తానీ బౌలర్లకు బౌండరీ లైన్ వైపు వేలు చూపిస్తూ వెక్కిరించడం కూడా కనిపించింది. ఈ సంఘటనలు మైదానంలో క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నప్పటికీ, పాకిస్తాన్ ఆటగాళ్లు ముందుగా చేసిన నాటకాలకు ఇవి ఒక ప్రతీకారంగా నిలిచాయి. గ్రూప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు పాకిస్తాన్‌తో చేతులు కలపకపోవడంతో ఈ మ్యాచ్‌ను పాకిస్తాన్ ప్రతీకార మ్యాచ్‌గా భావించింది, కానీ వారికి మరో ఓటమి తప్పలేదు.

## రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న క్వింటన్ డికాక్



సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్ క్వింటన్ డికాక్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే రిటైర్మెంట్ వెనక్కితీసుకుంటున్నట్లు ప్రకటించాడు. 2023 వన్డే వరల్డ్‌కప్ టోర్నీతో వన్డేలకు గుడ్ బై చెప్పాడు. ఆ తర్వాత ఏడాది అమెరికా, వెస్టిండీస్ సంయుక్త వేదికగా జరిగిన 2024 టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాడు. ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ తర్వాత సఫారీ జట్టు తరపున డికాక్ మళ్లీ బరిలోకి దిగలేదు. ఇప్పుడు రిటైర్మెంట్ వెనక్కితీసుకోవడంతోనే వచ్చే నెలలో పాకిస్థాన్‌తో జరగనున్న టీ20, వన్డే జట్టులో చోటు దక్కించుకున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్ తర్వాత పొట్టి ఫార్మాట్‌లో ఆడకపోయినా, రిటైర్మెంట్ మాత్రం ప్రకటించలేదు. ఇక టెస్టులకు 2021లోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అదే ఏడాది టెస్టుల్లో సౌతాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించాడు. గతేడాది డికాక్‌కు సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకోలేదు. ఇక తాజాగా రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న వెంటనే రెండు ఫార్మాట్లలో జట్టులో చోటు దక్కించుకున్నాడు. వరల్డ్‌కప్ టోర్నమెంట్లకు ముందు డికాక్ తిరిగిరావడం సౌతాఫ్రికా జట్టుకు బూస్ట్ ఇస్తుందనే చెప్పుకోవాలి.అయితే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్, ఆపై సంవత్సరం వన్డే ప్రపంకకప్ టోర్నమెంట్ ఉన్న నేపథ్యంలో డికాక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సౌతాఫ్రికా వచ్చే నెల నమీబియా, పాకిస్థాన్ పర్యటనలకు వెళ్లాల్సి ఉంది. ఇందులో అక్టోబర్ 11న నమీబియాతో ఏకైక టీ20, ఆ తర్వాత పాక్ టూర్‌లో రెండు టెస్టులు, మూడు టీ20, మూడు వన్డే మ్యాచ్?లు ఆడాల్సి ఉంది. పాక్ పర్యటన అక్టోబర్ 12న ప్రారంభమై నవంబర్ 08న ముగుస్తుంది. కాగా, 2013లో అంతర్జాతీయ వన్డే క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. మొత్తం 155 వన్డేల్లో 45.75 సగటుతో 6770 పరుగులు చేశాడు. ఇందులో 21 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక టీ20ల్లో 92 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 2584 పరుగులు, 54 టెస్టుల్లో 3300 రన్స్ చేశాడు. అయితే 2021లో డికాక్ ఆఖరి టెస్టు ఆడాడు. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లో చోటు దక్కించుకోలేదు. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో డికాక్ పలు రికార్డులు ఖాతాలో వేసుకున్నాడు. వరల్డ్‌కప్‌లో హిస్టరీలో అత్యధిక సెంచరీలు బాదిన దక్షిణాఫ్రికా క్రికెటర్ల జాబితాలో రెండో స్థానం సాధించాడు. దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్(4) తర్వాత హాషీం ఆమ్లా (2), ఫాఫ్ డుప్లెసిస్ (2), హర్షల్ గిబ్స్ (2)తో సంయుక్తంగా రెండో స్థానంలో ఉన్నాడు.

## పాకిస్థాన్ జట్టుపై షోయబ్ అక్తర్ విమర్శలు



టీమిండియా చేతిలో మరోసారి ఓడిన పాకిస్థాన్ జట్టుపై ఆ టీమ్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు. అసలు టీమ్‌మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో తనకు అర్థం కావడం లేదని, పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్, బౌలింగ్ ఏది సరిగ్గా లేదని విమర్శించాడు. తమ కెప్టెన్ సల్మాన్ అలీ అఘానే పెద్ద బొకడా గాడని, అతని వల్ల జట్టుకు నష్టం తప్పా ఒరిగేదేం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025 టోర్నీలో భాగంగా ఆదివారం జరిగిన సూపర్-4 పోరులో అద్భుత ప్రదర్శన కనబర్చిన భారత్ 6 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కాస్త పోటీ ఇచ్చినా.. భారత్ జోరుకు కళ్లెం వేయలేకపోయింది. అభిషేక్ శర్మ విధ్వంసకర హాఫ్ సెంచరీతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అక్తర్.. పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్‌తో పాటు ఆటగాళ్లపై ఘాటైన విమర్శలు చేశాడు.'పాకిస్థాన్ టీమ్ మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో నాకు అస్సలు అర్థం కావడం లేదు. పదే పదే తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మిడిలార్డర్ సరిగ్గా ప్లాన్ చేయలేదు. పవర్‌ప్లేను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం లేదు. బౌలర్లను కూడా తెలివిగా ఉపయోగించడం లేదు. ఆటగాళ్ల మధ్య సరైన సమన్వయం లేదు. బౌలింగ్ లైన్స్, లెంగ్త్‌లు చాలా పేలవంగా ఉన్నాయి. ఒక చెత్త బౌన్సర్‌తో బౌలింగ్ ప్రారంభించి మూల్యం చెల్లించుకున్నారు. ఆ తర్వాత పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. సల్మాన్ అలీ అఘా ఏం కెప్టెన్సీ చేస్తున్నాడో అతనికే తెలియాలి. అతనే జట్టులో బలహీనమైన వ్యక్తి. అతను ఆడుతున్న స్థానానికి అసలు అర్హుడేనా.? జట్టులో అతను ఏం చేస్తున్నాడు..? అతని మంచి వ్యక్తి కావచ్చు. కానీ ఏం లాభం..? జట్టు కోసం ఏం చేస్తున్నాడు..? తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యాలా రాణిస్తు న్నాడా? కెప్టెన్‌గా అతను తీసుకునే నిర్ణయాలు జట్టును మరింత కష్టాల్లోకి నెట్టుతు న్నాయి.'అని అక్తర్ విమర్శించాడు. భారత బ్యాటర్ల విధ్వంసంతో కెప్టెన్‌గా సల్మాన్ అలీ అఘా తడబడ్డాడు. పదే పదే బౌలర్లను మార్చాడు. అంతేకాకుండా లీగ్ దశలో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచు కున్నాడు. అప్పుడు కూడా అక్తర్ సల్మాన్ అలీ అఘాపై విమర్శలు గుప్పించాడు. 'మా ఐన్‌స్టీన్ బౌలింగ్ ఎంచుకోకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు.'అని సెటైర్లు పేల్చాడు.

# కీలక ఆటగాళ్లను వదులుకోనున్న ఆర్సీబీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ ఎడిషన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఘనంగా ఆరంభించాలని చూస్తోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో జట్టు గత ఎడిషన్‌లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌లో ఓడించి తొలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఇదే ఉత్సాహం వచ్చే సీజన్ స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తోంది. అందుకే జట్టులో మార్పులు చేర్పులకు డిసెంబర్‌లో జరిగే వేలంలో పాల్గొనేందుకు కసరత్తు షురూ చేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం డిసెంబ్‌లో మినీ వేలం నిర్వహిస్తారు. ఇందులో ఆటగాళ్లను కొనుగోలు చేసి జట్లలో కొన్ని మార్పులు చేయాలని అన్ని టీంలు చూస్తాయి. వేలంలో పాల్గొనేందుకు వీలుగా ముందు జట్లు కొంతమంది ఆటగాళ్లను రిలీజ్ చేస్తాయి. అలాంటి పనే ఆర్సీబీ కూడా చేయబోతోంది. ఆర్సీబీ నలుగురు ఆటగాళ్లను విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఇండియన్ ప్రీమియర్ లీగ్2025 కంటే ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 8.75 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. అతను 2022 నుంచి 2024 వరకు పంజాబ్ కింగ్స్ తరపున 11.50 కోట్లకు ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అతని ప్రదర్శన తీవ్ర నిరాశపరిచింది, చనాలను అందుకోలేక పోయింది. అతను 8 ఇన్నింగ్స్‌లలో 112 పరుగులు చేశాడు. తన బౌలింగ్‌లో పెద్దగా రాణించలేకపోయాడు.



కేవలం 2 వికెట్లు మాత్రమే తీసుకున్నాడు. అందుకే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి ముందు లివింగ్‌స్టోన్‌ను విడుదల చేయాలని ఆర్సీబీ భావిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. గత సీజన్‌లో గాయపడిన దేవదత్ పాడిక్కల్ స్థానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మయాంక్ అగర్వాల్‌ను నియమించుకుంది. అతను 2025లో ఆర్సీబీ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడాడు, 148.43 స్ట్రైక్ రేట్‌తో 95 పరుగులు చేశాడు. తదుపరి సీజన్‌కు పాడిక్కల్ అందుబాటులో ఉంటాడు, కాబట్టి వేలానికి ఎక్కువ డబ్బు సంపాదించడానికి జట్టు మయాంక్ ను విడుదల చేయడాన్ని మొగ్గు చూపే అవకాశం ఉంది. మయాంక్ అగర్వాల్ రికార్డులో ఐదు జట్లకు 131 మ్యాచ్‌లు ఉన్నాయి, 2,756 పరుగులు చేశాడు. అతను ఒక సెంచరీ మరియు 13 హాఫ్ సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ లుంగి ఎంగ్డి మంచి బౌలర్, కానీ అతను పెద్దగా ప్రభావం చూపలేదు. అతన్ని మొదట చెన్నై, తరువాత ఢిల్లీ క్యాపిటల్స్ 50 లక్షలకు కొనుగోలు చేశాయి. గత ఎడిషన్‌కు ముందు, అతన్ని బెంగుళూరు 1 కోటి రూపాయలకు కొనుగోలు చేసింది. ఇది అతని బేస్ ప్రైస్. అయితే, అతను మొత్తం సీజన్‌లో కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, 4 వికెట్లు తీసుకున్నాడు. రికార్డుల గురించి చెప్పాలంటే, 2018 నుంచి ఆడుతున్న లుంగి ఎంగ్డీ 16 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఏ సీజన్‌లోనూ అతను అన్ని మ్యాచ్‌లు ఆడలేదు. ఆ మ్యాచ్‌లలో అతనికి 29 వికెట్లు ఉన్నాయి.బెంగుళూరు వేలానికి ముందు అతన్ని విడుదల చేయవచ్చు. లియామ్ లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌లలో ఏడు హాఫ్ సెంచరీలతో సహా 1051 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 158.76, 13 వికెట్లు కూడా తీసుకున్నాడు.

# పవన్ ఓజీ ట్రైలర్ విడుదల

పవన్ కల్యాణ్ అభిమానులతోపాటు- తెలుగు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూసిన 'ఓజీ' -ట్రైలర్ వచ్చేసింది. ఆదివారం ఉదయమే రిలీజ్ చేస్తామని ఊరించిన చిత్ర బృందం.. తాజాగా విడుదల చేసింది. పవన్ కల్యాణ్ ÷-టసైలిష్ లుక్స్, తమన్ నేపథ్య సంగీతం ట్రైలర్‌లో హైలైట్‌గా ఉన్నాయి. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో పవన్ గ్యాంగ్‌స్టర్ ఓజాస్ గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్ర పోషించారు. ప్రియాంక మోహన్ హీరోయిన్. ఈ సినిమా ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకు రానుంది. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ- ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను... డిప్యూటీ- సీఎం అన్న విషయమే మర్చిపోయాను, అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్.ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ఓజి అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు,' అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీ-మ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.




# మీ ప్రేమాభిమానాలే ఇంతవాడిని చేశాయి

## 47 ఏళ్ల చిత్ర ప్రయాణంపై చిర్ ఎమోషన్



తన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై నేటికి 47 ఏళ్లు అయిన సందర్భంగా అగ్ర కథానాయకుడు చిరంజీవి పోస్ట్ పెట్టారు. ఆ చిత్రాన్ని గుర్తుచేసుకుంటూ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. నటుడిగా తనకు ఈ చిత్రం ప్రాణం పోసిందన్నారు. 22 సెప్టెంబర్ 1978.. కొణిదెల శివశంకర వరప్రసాద్ అనే నేను 'ప్రాణం ఖరీదు' చిత్రంతో మీకు పరిచయమయ్యాను. ఈ సినిమా విడుదలై నేటికి 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ సినిమా ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు ఎప్పుడూ కృతజ్ఞుడినై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే.. అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవ మర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. చిరంజీవి కథానాయకుడిగా నటించిన తొలి చిత్రం 'పునాది రాళ్లు'. అయితే, ఆ తర్వాత నటించిన 'ప్రాణం ఖరీదు' ముందుగా విడుదల కావటం గమనార్హం. కె.వాసు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో చిరు నరసింహ అనే పాత్రను పోషించారు. రావుగోపాలరావు, జయసుధ, చంద్రమోహన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఈ సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరుకు సోషల్ మీడియాలో సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రస్తుతం చిరంజీవి నాలుగు సినిమాలతో బిజీగా ఉన్నారు. అనిల్ రావిపుడి దర్శకత్వంలో 'మన శంకర వరప్రసాద్ గారు'లో నటిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఇది ప్రేక్షకుల ముందుకురానుంది . అలాగే వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర'తో సందడి చేయనున్నారు. 2026 వేసవిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ రెండింటితో పాటు- శ్రీకాంత్ ఓదెల, బాబీ దర్శకత్వంలో రెండు సినిమాలు లైనప్‌లో ఉన్నాయి.



## తెలుగు రాకపోయినా పరదా ఆకట్టుకుంది

మలయాళ నటి దర్శన రాజేంద్రన్ తన ఎంపికలతో ఎప్పుడూ ప్రత్యేకతను చూపిస్తూ ముందుకు సాగుతోంది. భాష అడ్డంకి కాదని, మంచి కథ ఉంటే ఎక్కడైనా నటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఇటీ-వల అనుపమ పరమేశ్వరన్‌తో కలిసి నటించిన 'పరదా' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన దర్శన, ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె మాట్లాడుతూ.. నాకు తెలుగు అస్సలు రాకపోయినా, పరదా స్క్రిప్ట్ నన్ను ఆకట్టుకుంది. అందుకే ఈ సినిమాలో నటించాను. భాషను తర్వాత నేర్చుకున్నా. మంచి కం-టె-ంట్ ఉన్న కథ వస్తే భాషతో సంబంధం లేదు. మొదట్లో ఒక భాష రాకపోతే అందులో నటించడం కష్టం అనుకున్నా. కానీ ఇప్పుడు అనిపిస్తోంది మంచి స్క్రిప్ట్ ఉంటే ఏ భాషలోనైనా చేస్తా అని తెలిపింది. అలాగే పాత్రల ఎంపిక పై తన అభిప్రాయం వెల్లడిస్తూ.. ఒకే రకమైన పాత్రలను పదే పదే చేయడం నాకు ఇష్టం లేదు. ఆలా చేస్తే నా నటనలో వైవిధ్యం ఉండదు. స్క్రిప్ట్ విన్నప్పుడు అది నాకు సుపరిచితంగా అనిపిస్తే అటు-వంటి పాత్రలను తప్పించుకుంటాను. కానీ కొత్తదనం ఉన్న ప్రత్యేకమైన పాత్రలు వస్తే మాత్రం వాటికి ఎప్పుడూ నో చెప్పలేనని చెప్పుకొచ్చింది. దర్శన వ్యాఖ్యలు ఆమెకు ఉన్న కథ పట్ల ఉన్న ఆసక్తి, భిన్న తను వెతుక్కునే తపనను చూపుతున్నాయి. దీంతో భవిష్యత్తులో ఆమె మరిన్ని విభిన్న భాషల్లో, విభిన్న పాత్రల్లో కనిపించే అవకాశం ఉందని చెప్పవచ్చు.



## దుల్కర్ నా బెస్ట్ ఫ్రెండ్

### కొత్తలోక హీరోయిన్ కళ్యాణి

మలయాళీ బ్యూటీ అయినప్పటికి కల్యాణి ప్రియదర్శన్ తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. హలో, చిత్రలహరి, రణరంగం సినిమాలతో టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ, తాజాగా విడుదలైన 'కొత్త లోక'లో సూపర్ ఉమెన్ పాత్రతో అలరించింది. ఇంతవరకు ప్రధానంగా సరదా పాత్రలు చేసిన ఆమె, ఈ సినిమాలో తొలిసారి యాక్షన్ సీన్లలో కనిపించడం ప్రత్యేకం. అయితే ఇటీ-వల ఇంటర్వ్యూలో కల్యాణి తన కెరీర్‌తో పాటు- వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంది. మా స్వస్థలం కేరళ అయినప్పటికీ నేను చెన్నై లో పుట్టి పెరిగాను. అమ్మానాన్న ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే షూటింగ్ సెట్స్ వాతావరణం నాకు పరిచయం. అక్కడి నుంచే సినిమాలపై ఆసక్తి పెరిగింది. 2017లో 'హలో' ద్వారా టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టాను. అప్పటి వరకు ఎక్కువగా లైట్ హార్టెడ్ రోల్స్ మాత్రమే చేసాను. కానీ 'కొత్త లోక' కోసం నేను ఆరు నెలలు స్పెషల్ ట్రైనింగ్ తీసుకుని యాక్షన్ సీక్వెన్స్ చేశాను. ఇది నాకు కొత్త అనుభవం అని చెప్పింది. అలాగే తన స్నేహితుడు దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ.. సినీ ఇండస్ట్రీలో నాకు దుల్కర్ బెస్ట్ ఫ్రెండ్. నాకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా, లేదా ఏదైనా సలహా కావాలన్నా మొదటి ఫోన్ దుల్కర్‌కే చేస్తాను. ఆయన నాకు చాలా సపోర్ట్‌గా ఉంటారని చెప్పి తన బంధాన్ని బయటపెట్టింది. కల్యాణి ప్రస్తుతం మలయాళం, తెలుగు సినిమాల్లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూ, విభిన్న పాత్రల ద్వారా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవాలని ప్రయత్నిస్తోంది.

## ప్రశాంత్ వర్మ అధీర నుంచి పోస్టర్



తన సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఓ సినిమా వస్తుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ చెప్పిన సంగతి తెలిసిందే. తాజాగా పీవీసీయూలో రానున్న 'అధీర'పై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. ఇందులో ఎస్‌జే సూర్య, కల్యాణ్ దాసరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచాన్ని చీకటి కమ్మేసినప్పుడు.. వెలుగు రూపంలో ఆశాకిరణం పుట్టుకొస్తుంది' అంటూ 'అధీర' నుంచి ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఈ సూపర్ హీరో ఫిల్మ్ రానున్నట్లు తెలిపారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు- వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం 20 స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ వివరించారు. ఇందులోభాగంగా ఇప్పటికే 'మహాకాళీ'ని ప్రకటించారు. 'మా యూనివర్స్‌కు కొత్త శక్తి జోడైంది. అత్యంత భయంకరమైన చెడుపై యుద్ధం చేయడానికి కాళికాదేవి స్వరూపం రానుంది. సూపర్ హీరోలు ఎలా ఉంటారో ఈ చిత్రంలో చూపించనున్నాం' అని 'మహాకాళీ'ని పరిచయం చేశారు. ఇప్పుడు ఈ 'అధీర' గ్లింప్స్‌ను 'ఓజీ' సినిమాలో చూపించాలని ప్లాన్‌లో ఉన్నట్లు- సమాచారం.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**